

నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162



ఎడిటర్: మహేష్ యాదవ్ | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2030 | సంచిక : 313 | బుధవారం 25 - నవంబర్ - 2026 | పేజీలు : 12 | వెల-3

Published From : KURNOOL circulated at Nandyal Alluri SitharamaRaju,Anakapalli,Anantapur,Annamayya,Bapatla,Chittoor, Konaseema,East Godavari,Eluru,Guntur,Kakinada,Krishna,,NTR, Palnadu,Parvathipuram Manyam,Prakasam,Nellore,Sri Sathya Sai,Srikakulam,Tirupati,Visakhapatnam,Vizianagaram,West Godavari, YSR Kadapa,Hyderabad,Ranga Reddy,Medchal-Malkajgiri,Warangal,Hanamkonda,Nizamabad,Karimnagar, Khammam,



కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాలు శివనామస్మరణతో పులకించిపోతున్నాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచే శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. అత్యంత పవిత్రమైన ఈ రోజున పరమశివుడిని దర్శించుకుని, దీపారాధన చేయడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు పోటెత్తారు. హరహర మహాదేవ శంభో శంకర అంటూ మార్మోగుతున్న పంచాక్షరీ మంత్రంతో ఆలయ ప్రాంగణాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి తెల్లవారుజాము నుంచే భక్తులు గోదావరి, కృష్ణా వంటి పుణ్య నదుల స్నానఘట్టాలకు చేరుకుని పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. అనంతరం కార్తిక దీపాలను వెలిగించి, నదుల్లో వదులుతూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. తెలంగాణలోని వేములవాడ, కాళేశ్వరం, కీసరగుట్ట, వేయిస్తంభాల గుడి, అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం, శ్రీకాళహస్తి, ద్రాక్షారామం, అమరావతి, పాలకొల్లు వంటి పంచారామ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. కొవ్వూరు గోష్పాద క్షేత్రంలోనూ భక్తుల రద్దీ అధికంగా ఉంది. ప్రధాన ఆలయాలతో పాటు ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం కేతగుడిపి, ఆదిలాబాద్‌లోని గోపాలకృష్ణ మఠం, ఖమ్మం జిల్లా నేరడ శివాలయం, కూసుమంచి వంటి ప్రాంతాల్లోనూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది పౌర్ణమి తిథి నవంబర్ 23 రాత్రి 11:42 గంటలకు ప్రారంభమై, నవంబర్ 24 రాత్రి 8:23 గంటల వరకు ఉండటంతో భక్తులు రోజంతా పూజల్లో పాల్గొంటున్నారు. త్రిపురాసుర సంహారానికి ప్రతీకగా సాయంత్రం వేళ ఆలయాల్లో జ్వాలాతోరణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక క్యూలైన్లు, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలో కార్తిక పౌర్ణమి, గురునానక్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఆలయాలకు భక్తుల తాకిడి మరింత పెరిగింది.



సముద్రంలో ఏడుగురు మత్స్యకారుల గల్లంతు..



వేటకు వెళ్లి గల్లంతైన ఏడుగురు మత్స్యకారులు

తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన చంద్రబాబు

కోస్ట్‌గార్డ్ నౌకలు నేవీ హెలికాప్టర్‌తో ముమ్మరంగా కొనసాగుతున్న గాలింపు

కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రంగంలోకి దిగాలన్న వైఎస్ జగన్

గుడిసె అంటుకొని ఐదేళ్ల బాలుడు సజీవ దహనం

కొత్తపల్లి – నంది పత్రిక : మండలంలోని బలపాలతిప్ప గ్రామంలో ప్రమాదవశాత్తు గుడిసె అంటుకొని ఐదేళ్ల బాలుడు సజీవ దహనం అయ్యాడు. గ్రామానికి చెందిన కాట్రాజ్ ఈరన్న భారతమ్మ అనే గిరిజన దంపతులకు ఇద్దరు కుమారులు కలరు. మంగళవారం మధ్యాహ్నకాల సమయంలో ఐదేళ్ల ధర్మ కిరణ్ అనే బాలుడు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు గుడిసె నిప్పు అంటుకుంది. తల్లి బట్టలు ఉతికేందుకు బయటకు వెళ్ళింది. ఒక్కసారిగా గుడిసె నిప్పుంటుకొని భారీ పొగలు రావడంతో గమనించిన తల్లిదండ్రులు బంధువులు చుట్టుపక్కల వారు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అంతలోపే ఘోరం జరిగిపోయింది. బాలుడు ధర్మ కిరణ్ బయటికి రాలేక సజీవ దహనం అయ్యాడు. కళ్ళముందే కన్న బిడ్డ అగ్నికి ఆహుతి అవుతుదండతో తల్లిదండ్రులు బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు





అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా గ్లోబల్ సమ్మిట్:

భారత్ ఫ్యూచర్ సిటీలో సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన శ్రీధర్ బాబు

డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026

సమ్మిట్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం

హైదరాబాద్ శివారులోని భారత్ ఫ్యూచర్ సిటీలో త్వరలో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026' ఏర్పాట్లను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వేదిక నిర్మాణం, ఎక్స్‌పో జోన్, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ, అతిథుల వసతి తదితర అంశాలపై అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. సమ్మిట్ ఏర్పాట్లను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

నామినేషన్లు వేయడానికి కోర్టు ఆర్డర్లు కావాలా?

పంచాయతీ ఎన్నికల్లో అధికార కూటమి అరాచకాలకు పాల్పడుతోందన్న విడదల రజని

ఎన్నికలు పారదర్శకంగా జరిగితే టీడీపీ ఓటమి ఖాయమని వ్యాఖ్య

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపణ



ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజని మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో అధికార కూటమి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తే తెలుగుదేశం పార్టీ ఓటమి ఖాయమని ఆమె పేర్కొన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణ మహిళలకు చిలకపచ్చ చీరలు..

రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మహిళలకు 'ఇందిరమ్మ చీరల' పంపిణీ చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రాజ్యాంగ దినోత్సవమైన నవంబర్ 26న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. 'ఇందిరా మహిళా శక్తి' పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి మంది మహిళలకు రామచిలుక రంగు (ప్యారెట్ గ్రీన్) చీరలను అందించనున్నారు. ఆహార భద్రత లేదా రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లోని 18 ఏళ్లకు పైబడిన మహిళలను ఈ పథకానికి లబ్ధిదారులుగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇందులో గ్రామీణ ప్రాంతాలకు చెందిన 65 లక్షల మంది, పట్టణ ప్రాంతాలకు చెందిన 35 లక్షల మంది మహిళలు ఉన్నారు. మొత్తం కోటి చీరల్లో 6.30 మీటర్ల పొడవు కలిగిన పాలిస్టర్ చీరలు 95 లక్షలు కాగా, 9 మీటర్ల పొడవు ఉండే పాలీ-కాటన్ చీరలు 5 లక్షలు ఉన్నాయి. స్థానిక చేనేత రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు సిరిసిల్ల తదితర ప్రాంతాల్లోని నేత కార్మికులకు చేతినిండా పని కల్పించే ఉద్దేశంతో ఈ చీరల తయారీ బాధ్యతలను వారికి అప్పగించారు.



నవంబర్ 26న తెలంగాణలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ చీరల పంపిణీ

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

పంజాబ్ రాజకీయాల్లో కీలక పరిణామం.



పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ, అకాలీదళ్ పాత్తు

ఎన్డీఏ భాగస్వాములుగా కలిసి పోటీ చేస్తామని అమిత్ షా ప్రకటన

పంజాబ్‌లో డ్రగ్స్, అవినీతి నిర్మూలనే ప్రధాన లక్ష్యమని స్పష్టీకరణ

అకాలీదళ్ తమ పాత మిత్రపక్షమని, వారి రాకతో ఎన్డీఏ పూర్తి అయ్యిందని వ్యాఖ్య

2029 డిసెంబర్ 31 నాటికి డ్రగ్స్‌ను నిర్మూలిస్తామని ధీమా

మోదీ తనకు తాను వేసుకోవాల్సిన ప్రశ్న

కేరళ ముఖ్యమంత్రి సతీశన్ వారం రోజుల క్రితం ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలుసుకుని రూ. లక్ష కోట్లతో చేపట్టిన 'మిషన్ సముద్ర' ప్రాజెక్టుకు కేంద్రం తోడ్పాటు నందించాలని కోరారు. విజింజం రేవు చుట్టూ రింగు రోడ్డు, రైలు కారిడార్లు, పారిశ్రామిక సముదాయాలు, కొచ్చి రేవుతో పాటు చిన్నరేవులు, మౌలిక సదుపాయాల పార్కులు, ఓడల మరమ్మతు సౌకర్యాలు, జాతీయ రహదారులు, అంతర్జాతీయ విమానాశ్రయాలతో అనుసంధానించడం ఈ 'మిషన్ సముద్ర' లక్ష్యం. కేరళ ప్రభుత్వం చేపట్టిన బృహత్తర ప్రాజెక్టే అయినా అది అదానీ గ్రూప్‌కు ప్రయోజనం చేకూరుస్తుందనడంలో సందేహం లేదు. ఆశ్చర్యకరమైన విషయం ప్రధానమంత్రితో కేరళ ముఖ్యమంత్రి సమావేశమైన నాడే అమెరికాలోని షికాగో విశ్వవిద్యాలయ విద్యార్థులతో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ మాట్లాడుతూ, అదానీ కంపెనీలకు మోదీ సర్కార్ సంపూర్ణంగా అండదండలనందిస్తున్నదని ఆక్షేపించారు.నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అదానీ గ్రూప్ ఈ దేశంలో ఒక బడా వ్యాపార సామ్రాజ్యంగా విస్తరిల్లేందుకు సహాయ సహకారాలు అన్ని విధాలా సమకూరుతున్న విషయాన్ని రాహుల్ గాంధీ ఒక రాజకీయ అంశంగా ఇంటా బయటా తరచూ లేవనెత్తుతున్నారు. అయితే అదానీ గ్రూపు నుంచి ప్రయోజనాలను పొందేందుకు ఏ రాష్ట్ర ప్రభుత్వమూ వెనుకాడడం లేదన్న వాస్తవం కూడా సామాన్య ప్రజలకూ తెలుసు. తాను ఏ వ్యాపార సంస్థకూ వ్యతిరేకం కానని, గుత్త వ్యాపార సంస్థలను మాత్రమే వ్యతిరేకిస్తానని ఇదే రాహుల్ చెప్పిన విషయం తెలిసిందే. నిజానికి 2015లో అదానీ గ్రూపుతో ఒప్పందం కుదుర్చుకున్నది ముఖ్యమంత్రి ఊమెన్ చాందీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే. అదానీకి అనుకూలంగా నిబంధనలు మార్చి, ఆ ఒప్పందాన్ని చాందీ ప్రభుత్వం కుదుర్చుకున్నదని అందులో దాదాపు రూ. 6000 కోట్ల అవినీతి జరిగిందని నాటి సీపీఐ(ఎం) నేతలు విమర్శించారు. అయితేనేం, 2016 ఎన్నికల్లో ఇదే అంశాన్ని ప్రముఖంగా ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన పినరయి విజయన్ ప్రభుత్వ హయాంలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. 'మిషన్ సముద్ర' వల్ల తీర ప్రాంతాలు మరింతగా కోతకు గురై మత్స్యకారులకు తీరని నష్టం వాటిల్లుతుందని రగిలిన ఆందోళనకు నాటి ప్రతిపక్ష నేత సతీశన్ మద్దతునిచ్చారు. ఇప్పుడు అదే సతీశన్ తాను అధికారంలోకి వచ్చీ రాగానే రూ. 400 కోట్లు మంజూరు చేయడమే గాక, ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి ఈ ప్రాజెక్టును మరింత భారీ స్థాయిలో చేపట్టేందుకు ప్రతిపాదనలు సమర్పించారు. దీనితో మళ్లీ సీపీఐ(ఎం) పార్టీ పాత విమర్శలకు పదును పెట్టి కొత్త బాణాలను ఎక్కుపెడుతోంది. 'మిషన్ సముద్ర'ను అదానీ లాభాలను పెంచే బ్లూప్రింట్‌గా అభివర్ణించింది.మోదీని సతీశన్ కలిసిన రోజు ఢిల్లీలోని ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియాలో వామపక్ష, కాంగ్రెస్ అనుకూల విలేఖరుల మధ్య ఆసక్తికరమైన వాగ్వివాదం చోటు చేసుకున్నది. 'అదానీ కోసమే కదా.. మీ ముఖ్యమంత్రి మోదీని కలిశారు' అని వామపక్ష విలేఖరి అంటే 'మీరు మాత్రం అదానీని పెంచి పోషించలేదా' అని కాంగ్రెస్ అనుకూల విలేఖరి అన్నారు. 'మేము అదానీని మా నిబంధనల ప్రకారం పనిచేయనిచ్చాం.. మీరు అదానీ నిబంధనల ప్రకారం పనిచేస్తున్నారు' అని వామపక్ష విలేఖరి జవాబిచ్చారు. ఈ సంభాషణ వింటూ నవ్విన మరో విలేఖరి వారికి సర్దిచెబుతూ 'అందరం గొంగట్లో తింటున్నాం.. వెంట్రుకలు ఏరడం దేనికి?' అని వ్యాఖ్యానించారు.స్పష్టంగా చెప్పాలంటే ఎవరి ప్రోత్సాహంతో ఒక వ్యాపార సంస్థ బలోపేతం అయిందన్న విషయాన్ని విస్మరించి ఆ సంస్థకు ఎర్రతివాచీ పరిచేందుకు ఏ రాష్ట్ర ప్రభుత్వమూ వెనుకాడదని, వెనుకాడడం లేదన్న వాస్తవమే ప్రధానం. తమిళనాడులో కాంగ్రెస్ మద్దతుతో ముఖ్యమంత్రి అయిన జోసెఫ్ విజయ్‌ను కొద్ది రోజుల క్రితం ఒక వివాహ వేడుకలో గౌతమ్ అదానీ కలుసుకున్నారు. రేవులు, సౌరశక్తి, డేటా సెంటర్, సిమెంట్ ఉత్పత్తి, సీఎన్జీ పంపిణీ, విమానాశ్రయాల ప్రైవేటీకరణతోపాటు కొన్ని వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను అదానీ గ్రూపు తమిళనాడులో అమలుపరుస్తోంది. కాంగ్రెస్ ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అధికారంలో ఉన్న కర్ణాటకలో కూడా అనేక పట్టణ రవాణా, మెగా మౌలిక సదుపాయాలు, విమానయానం, పునరుత్పాదక ఇంధనం, సిమెంట్ ఉత్పత్తి, థర్మల్ ప్లాంట్, సొరంగ మార్గ నిర్మాణం వంటి ప్రాజెక్టులకు అదానీ గ్రూప్ లక్ష కోట్లను ఖర్చు పెడుతోంది. తెలంగాణలో ఇప్పటికే ఏరోస్పేస్ డిఫెన్స్ పార్కును నిర్మించిన అదానీ గ్రూప్... రేవంత్ ప్రభుత్వం బృహత్తర స్థాయిలో తలపెట్టిన డిఫెన్స్ఏరోస్పేస్ కారిడార్‌లో కీలకపాత్ర పోషించనున్నది. వచ్చే నెలలో జరుగనున్న డిఫెన్స్ ఎక్స్‌పోకు కేంద్రం ఇప్పటికే అనుమతినిచ్చిన విషయం తెలిసిందే. తెలంగాణలో సైతం ఏఐ గ్రీన్ డేటా సెంటర్, పునరుత్పాదక ఇంధనం, సిమెంట్ ఉత్పత్తి, హైవేల నిర్మాణంలో అదానీ గ్రూప్ చేయూతనిస్తోంది. గతంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో కూడా అదానీ గ్రూప్ బొగ్గు మైనింగ్‌తో పాటు పలు కీలక ప్రాజెక్టులను చేపట్టింది.అదానీ గ్రూప్ కంటే ఎంతో ముందు అంబానీ గ్రూపు, ఇతర పారిశ్రామిక సంస్థలు దేశ రాజకీయాలను, ఆయా పార్టీలను ప్రభావితం చేసిన సందర్భాలు లేకపోలేదు. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ రెండు రాజ్యసభ సీట్లలో ఒక దాన్ని రిలయన్స్ గ్రూప్‌కు ఉత్పాదక విభాగాన్ని పర్యవేక్షించే ధన్‌రాజ్ నత్వానీకి కేటాయించారు. ఆయన తండ్రి, అదే గ్రూప్‌లో మరో అగ్రస్థానంలో ఉన్న పరిమళ్ నత్వానీ జార్ఖండ్‌లో బీజేపీ తరఫున ఎన్నికయ్యేందుకు అవసరమైన ఓట్లు లేకపోయినా జార్ఖండ్ ముక్తి మోర్చా ఓట్లను చీల్చి ఇప్పటికే రాజ్యసభ సభ్యుడుగా ఎన్నికయ్యారు. అంతకు ముందు ఆయన వైసీపీ తరఫున ఏపీ నుంచి రాజ్యసభకు వెళ్లిన విషయం తెలిసిందే. యూపీలో సమాజ్‌వాదీ పార్టీ తరఫున ధన్‌రాజ్ నత్వానీకి ఎందుకు సీటు కేటాయించారని అడిగినప్పుడు రామ్‌మనోహర్ లోహియా సోషలిస్టు సూత్రాల ప్రకారం యువతకు ఉపాధి కల్పించాలంటే పరిశ్రమలు అవసరమని అఖిలేశ్ సమాధానమిచ్చారు. బీజేపీ అగ్రనేతలే అఖిలేశ్‌కు ఫోన్ చేసి నత్వానీకి సీటు ఇప్పించారన్న విషయంపై ఢిల్లీ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇదే సమాజ్‌వాదీ పార్టీ ములాయంసింగ్ యాదవ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమర్‌సింగ్ సలహాతో అనిల్ అంబానీని రాజ్యసభకు ఎంపిక చేసింది. సాధారణంగా ఇలాంటి టిక్కెట్ల కేటాయింపులు పారిశ్రామికవేత్తలు ఇచ్చే నిధులకు అనుగుణంగా జరుగుతాయనడంలో సందేహం లేదు. సమాజ్‌వాదీ పార్టీ మాత్రమే కాదు, బహుజన సమాజ్‌పార్టీ, అనేక ప్రాంతీయ పార్టీలు బడా పారిశ్రామికవేత్తలకు ఇచ్చే సీట్ల వెనుక మతలబు ఇదే.అంబానీ గ్రూప్ ప్రభావం కాంగ్రెస్ పైనే అధికంగా ఉన్నదన్న విషయంలో సందేహం లేదు. ఈ గ్రూప్ వ్యవస్థాపకుడు ధీరూభాయ్ అంబానీకి ఇందిరాగాంధీ నుంచి సహాయ సహకారాలు సంపూర్ణంగా ఉండేవి. ఈ విషయం సోనియాగాంధీకి బాగా తెలుసు. ఆమె తన ఆత్మకథలో అదానీ, అంబానీల గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. రాజీవ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షానికి ఒక కార్పొరేట్ సంస్థ మద్దతునిచ్చిందని మాత్రం



ఆమె ఆరోపించారు. ఇందిర హయాంలో 1982 నుంచి 84 వరకు, యూపీఏ హయాంలో 2009 నుంచి 2012 వరకు ఆర్థిక మంత్రిగా ఉన్న ప్రణబ్ ముఖర్జీ రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు అనుగుణంగా తీసుకున్న అనేక నిర్ణయాలపై తీవ్ర విమర్శలు ఉండేవి. ఒక దశలో సోషలిస్టు పార్లమెంటేరియన్ మధు దండావతే అయితే ప్రణబ్‌ను 'రిలయన్స్ మంత్రి'గా అభివర్ణించారు. ఇదే ప్రణబ్ యూపీఏ హయాంలో ఏడేళ్ల పన్ను మినహాయింపును సహజవాయు ఉత్పత్తికి విస్తరించడంతో అంబానీ గ్రూప్ భారీ ప్రయోజనం పొందింది. అయితే ఈ నిర్ణయాలకు ప్రణబ్ ఒక్కరే కారకుడని చెప్పలేము. జైపాల్‌రెడ్డిని పెట్రోలియం మంత్రిత్వ శాఖ నుంచి శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖకు బదిలీ చేయడం వెనుక ఈ అంశమే ఉన్నట్లు వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. రిలయన్స్ ప్రతినిధి అనూ టాండన్‌కు యూపీఏ హయాంలోనే కాంగ్రెస్ టికెట్ ఇచ్చారు. ఆ సమయంలో నీరా రాడియా టేపులు విన్నవారికి కార్పొరేట్‌రాజకీయ పార్టీల కుమ్మక్కు స్పష్టంగా అర్థమవుతుంది. పదేళ్లు కాంగ్రెస్ ఎంపీగా, ఇప్పుడు బీజేపీ ఎంపీగా ఉన్న నవీన్ జిందాల్ లాంటి వ్యాపారస్థులకు పార్టీలు ఉండవని బాగా తెలుసు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో వ్యాపారం చేయడానికి అదానీ గ్రూప్‌ను అనుమతించాలా వద్దా లేక ప్రతిపక్షాలకు చెందిన ముఖ్యమంత్రులను ప్రధానమంత్రి కలవాలా వద్దా అనేది ఇక్కడ అసలు సమస్య కాదు. ప్రతి ప్రభుత్వానికి, ప్రతి కార్పొరేట్ సంస్థకు ఒకే విధమైన పారదర్శకత, జవాబుదారీ ప్రమాణాలు వర్తిస్తున్నాయా లేదా అన్నదే అసలు ప్రశ్న. ఒక ప్రభుత్వం వేల కోట్ల రూపాయల మేరకు పెట్టుబడి ఒప్పందాలపై సంతకం చేసినప్పుడు, భూమిని, మౌలిక సదుపాయాల మద్దతును ఇష్టారాజ్యంగా అందించినప్పుడు ఎంత మందికి ఉపాధి లభించింది, సమాజానికి ఎన్ని ప్రయోజనాలు చేకూరాయి, దేశంలో 40శాతం సంపద 1శాతం వ్యక్తుల గుప్పిట్లోకి ఎలా చేరింది అన్న విషయాలు ప్రజలకు తెలియాలి. ఈ నెల 19న వ్యాపార పారిశ్రామిక మండలి (ఫిక్కీ) సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. కార్పొరేట్ పన్నును భారీగా తగ్గించినప్పటికీ, వ్యాపారాన్ని సులభతరం చేసే అనేక చర్యలు చేపట్టినప్పటికీ, ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు, కార్మికుల వేతనాలు ఎందుకు పెరగడం లేదని, ఎగుమతులపై ఇంకా ఎందుకు ఆధారపడుతున్నామని ఆయన ప్రశ్నించారు. 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మోదీ ఇది తనకు తాను వేసుకోవాల్సిన ప్రశ్న.

శివనామస్మరణతో మార్మోగుతున్న తెలుగు రాష్ట్రాలు

కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాలు శివనామస్మరణతో పులకించిపోతున్నాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచే శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. అత్యంత పవిత్రమైన ఈ రోజున పరమశివుడిని దర్శించుకుని, దీపారాధన చేయడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు పోటెత్తారు. హరహర మహాదేవ శంభో శంకర అంటూ మార్మోగుతున్న పంచాక్షరీ మంత్రంతో ఆలయ ప్రాంగణాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి తెల్లవారుజాము నుంచే భక్తులు గోదావరి, కృష్ణా వంటి పుణ్య నదుల స్నానఘట్టాలకు చేరుకుని పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. అనంతరం కార్తిక దీపాలను వెలిగించి, నదుల్లో వదులుతూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. తెలంగాణలోని వేములవాడ, కాళేశ్వరం, కీసరగుట్ట, వేయిస్తంభాల గుడి, అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం, శ్రీకాళహస్తి, ద్రాక్షారామం, అమరావతి, పాలకొల్లు వంటి పంచారామ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. కొవ్వూరు గోష్పాద క్షేత్రంలోనూ భక్తుల రద్దీ అధికంగా ఉంది. ప్రధాన ఆలయాలతో పాటు ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం కేతగుడిపి, ఆదిలాబాద్‌లోని గోపాలకృష్ణ మఠం, ఖమ్మం జిల్లా నేరడ శివాలయం, కూసుమంచి వంటి ప్రాంతాల్లోనూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది పౌర్ణమి తిథి నవంబర్ 23 రాత్రి 11:42 గంటలకు ప్రారంభమై, నవంబర్ 24 రాత్రి 8:23 గంటల వరకు ఉండటంతో భక్తులు రోజంతా పూజల్లో పాల్గొంటున్నారు. త్రిపురాసుర సంహారానికి ప్రతీకగా సాయంత్రం వేళ ఆలయాల్లో జ్వాలాతోరణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నారు.

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక క్యూలైన్లు, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలో కార్తిక పౌర్ణమి, గురునానక్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఆలయాలకు భక్తుల తాకిడి మరింత పెరిగింది.

పల్నాడు నీటి పథకంపై రాజకీయమా!

మహారాష్ట్ర, కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాల పంపిణీపై కృష్ణా జల వివాదాల రెండో ట్రిబ్యునల్ (బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్) ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో వ్యాజ్యం నడుస్తున్నది. పర్యవసానంగా 1976 నుంచి అమలులో ఉన్న కృష్ణా జల వివాదాల మొదటి ట్రిబ్యునల్ తీర్పే అమలులో ఉన్నది. రాష్ట్ర విభజన తర్వాత కృష్ణా, గోదావరి జలాలపై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తాయి. కృష్ణా జలాలపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ చేస్తున్నది. కొన్ని వివాదాలపై సుప్రీంకోర్టులో వ్యాజ్యం నడుస్తున్నది. 1956 అంతరాష్ట్ర నదీ జల వివాద చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రిబ్యునల్ తీర్పులు, సుప్రీంకోర్టు తీర్పులు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2013, రెండు రాష్ట్రాలకు శిరోధార్యం. ఈ పూర్వరంగంలో తాజాగా తెరపైకి వచ్చిన తాగునీటి పథకంపై వివాదాన్ని పరిశీలిద్దాం. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందించే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్ పథకాన్ని, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ 2019లో ప్రారంభించింది. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో వ్యయాన్ని భరించాలి. తెలంగాణ ప్రభుత్వం 2016 నుంచే 'మిషన్ భగీరథ' పేరుతో తాగునీటి పథకాన్ని అమలుచేస్తూ ముందంజలో ఉన్నది. ఆంధ్రప్రదేశ్ వెనకబడి ఉన్నది. గత ప్రభుత్వ కాలంలో రాష్ట్ర వాటా నిధులను మంజూరు చేయకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం నిధులు సద్వినియోగం కాలేదు. 'జల్ జీవన్ మిషన్'ను ఆంధ్రప్రదేశ్‌లో అమరజీవి జలధార పథకం పేరుతో అనుసంధానం చేసి అమలు చేయడానికి, 'ఆంధ్రప్రదేశ్ జల్ జీవన్ వాటర్ సప్లై కార్పొరేషన్'ను ఏర్పాటు చేశారు. రూ.30,156కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళిక రూపొందించి, అమలు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈ పథకాన్ని 2026 అక్టోబరులో ప్రొద్దుటూరులో లాంఛనంగా ప్రారంభించారు. రూ.10,000కోట్ల మేరకు ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకోవడానికి ప్రభుత్వం ఈ కార్పొరేషన్‌కు అనుమతి ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ల నుంచి రూ.2,500 కోట్లు కేటాయిస్తామని వెల్లడించింది. 'అమరజీవి జలధార' పథకంలో భాగంగా పల్నాడు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు శాశ్వత తాగునీరు అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన పథకం పల్నాడు వాటర్ గ్రిడ్. దీని అంచనా వ్యయం రూ.1,200కోట్లు. దీనికి, మొదటి దశలో 0.57 టీఎంసీ, తర్వాత ఏడాదికి 1.86 టీఎంసీల నీటిని నాగార్జునసాగర్ జలాశయం నుంచి వినియోగించుకునేలా ప్రణాళిక రూపొందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు సమకూరుస్తున్నాయి. కేంద్ర జలశక్తి సహాయ మంత్రి 2025 మార్చి 17న రాజ్యసభలో చేసిన ప్రకటనలో ఈ పథకం గురించి ప్రస్తావించారు. 2027 నాటికి ఈ పనులను పూర్తి చేయాలన్న లక్ష్యంతో రూ.100 కోట్ల వ్యయంతో పనులు పూర్తి చేశారని చెబుతున్నారు. నాగార్జునసాగర్ జలాశయంలో 510 అడుగుల నీటి మట్టం నుంచి నీటిని తరలించడానికి వీలుగా మౌలిక సదుపాయాల నిర్మాణ కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టింది. ఈ పనులు రహస్యంగా ఏమీ జరగడం లేదు. అయినా ఈ తాగునీటి పథకాన్ని తెలంగాణలోని ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ రాజకీయ అస్త్రంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎక్కుపెట్టింది. ఆ పార్టీ వాదనలన్నీ 'బోడిగుండుకూ మోకాలికీ ముడి' లాంటి సామెతలను గుర్తుచేస్తున్నాయి. నాగార్జునసాగర్ జలాశయం నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన 'పల్నాడు వాటర్ గ్రిడ్' పథకం ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదానికి కేంద్రబిందువుగా మారింది. ఈ సమస్య రావణ కాష్ఠంలా కాలుతూనే ఉండటానికి అన్నట్టు రాజకీయ స్వార్థపరులు నిత్యం ఆజ్యం పోస్తూనే ఉన్నారు. వాళ్లు అమలులో ఉన్న ట్రిబ్యునల్ తీర్పును గానీ, 2013 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని గానీ ఖాతరు చేయటం లేదు. బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం, సాగర్ కుడి కాలువ కింద 11.17 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటికి, తాగునీటికి 132 టీఎంసీల కేటాయింపు ఉన్నది. అందులో తాగునీటికి 2.55 టీఎంసీలు. ఆ నీటిని కుడి కాలువ పరిధిలోని పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో ఉన్న చెరువులను నింపి తాగునీరు సరఫరా చేయాలి. ట్రిబ్యునల్ కేటాయించిన ఆ నీటి నుంచే 1.86 టీఎంసీలు పల్నాడు వాటర్ గ్రిడ్ ద్వారా అందించడానికి ప్రభుత్వం పూనుకున్నది. బచావత్ ట్రిబ్యునల్ ఎడమ కాలువకు 132 టీఎంసీ కేటాయించింది. అందులో 106.2 టీఎంసీలు తెలంగాణకు, 32.25 టీఎంసీలు ఆంధ్రకు కేటాయించింది. ఆవిరి నష్టాలకు 17 టీఎంసీలు. మొత్తం 281 టీఎంసీలను ట్రిబ్యునల్ కేటాయించింది. ఆవిరి నష్టాలతో కలిపి ఆంధ్రప్రదేశ్‌కు 174.8 టీఎంసీలు, తెలంగాణకు 106.20 టీఎంసీల కేటాయింపు ఉన్నది. అలాగే, హైదరాబాద్‌సికింద్రాబాద్ జంట నగరాలకు తాగునీటి సరఫరా కోసం ట్రిబ్యునల్ 3.90 టీఎంసీలు కేటాయించింది.

శివనామస్మరణతో మార్మోగుతున్న తెలుగు రాష్ట్రాలు

కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాలు శివనామస్మరణతో పులకించిపోతున్నాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచే శైవక్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. అత్యంత పవిత్రమైన ఈ రోజున పరమశివుడిని దర్శించుకుని, దీపారాధన చేయడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు పోటెత్తారు. హరహర మహాదేవ శంభో శంకర అంటూ మార్మోగుతున్న పంచాక్షరీ మంత్రంతో ఆలయ ప్రాంగణాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి తెల్లవారుజాము నుంచే భక్తులు గోదావరి, కృష్ణా వంటి పుణ్య నదుల స్నానఘట్టాలకు చేరుకుని పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. అనంతరం కార్తిక దీపాలను వెలిగించి, నదుల్లో వదులుతూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. తెలంగాణలోని వేములవాడ, కాళేశ్వరం, కీసరగుట్ట, వేయిస్తంభాల గుడి, అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం, శ్రీకాళహస్తి, ద్రాక్షారామం, అమరావతి, పాలకొల్లు వంటి పంచారామ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. కొవ్వూరు గోష్పాద క్షేత్రంలోనూ భక్తుల రద్దీ అధికంగా ఉంది. ప్రధాన ఆలయాలతో పాటు ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం కేతగుడిపి, ఆదిలాబాద్‌లోని గోపాలకృష్ణ మఠం, ఖమ్మం జిల్లా నేరడ శివాలయం, కూసుమంచి వంటి ప్రాంతాల్లోనూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది పౌర్ణమి తిథి నవంబర్ 23 రాత్రి 11:42 గంటలకు ప్రారంభమై, నవంబర్ 24 రాత్రి 8:23 గంటల వరకు ఉండటంతో భక్తులు రోజంతా పూజల్లో పాల్గొంటున్నారు. త్రిపురాసుర సంహారానికి ప్రతీకగా సాయంత్రం వేళ ఆలయాల్లో జ్వాలాతోరణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నారు.

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక క్యూలైన్లు, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలో కార్తిక పౌర్ణమి, గురునానక్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఆలయాలకు భక్తుల తాకిడి మరింత పెరిగింది.

సముద్రంలో ఏడుగురు మత్స్యకారుల గల్లంతు..

కాకినాడ జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లి గల్లంతైన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వారిని గుర్తించేందుకు సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తూ ధైర్యం చెప్పాలని అధికారులకు స్పష్టం చేశారు.ఏడుగురు మత్స్యకారులు నవంబర్ 4వ తేదీన మోటరైజ్డ్ బోటులో సముద్రంలోకి వేటకు వెళ్లారు. నవంబర్ 10న విశాఖపట్నం హార్బర్‌కు చేరుకుని వేటలో పడిన చేపలను విక్రయించిన అనంతరం తిరిగి సముద్రంలోకి ప్రయాణమయ్యారు. నవంబర్ 14 వరకు వారు తమ కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా సంప్రదింపులు జరిపారు. ఆ తర్వాత నుంచి వారి నుంచి ఎలాంటి సమాచారం అందలేదు. అయితే నవంబర్ 18న ఒడిశాలోని పారాదీప్ పోర్టు సమీపంలో వీరి బోటు ఉన్నట్లు గుర్తించినప్పటికీ, నవంబర్ 19 నుంచి పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి.బోటులోని ఏడుగురు మత్స్యకారుల మొబైల్ ఫోన్లు స్విచ్ఛాఫ్ అయ్యాయని, బోటుకు అమర్చిన జీపీఎస్ ట్రాన్స్‌పాండర్ ఆన్ చేయకపోవడం వల్ల శాటిలైట్ లేదా జీపీఎస్ ద్వారా కూడా ఆచూకీ గుర్తించడం సాధ్యం కాలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీంతో కాకినాడ జిల్లా మత్స్యశాఖ అధికారులు భారత కోస్ట్‌గార్డ్ సహాయాన్ని కోరారు. ప్రస్తుతం కోస్ట్‌గార్డ్ నౌకలు, భారత నౌకాదళానికి చెందిన హెలికాప్టర్లతో పారాదీప్ తీర ప్రాంతంలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కాకినాడ, చెన్నై, ఒడిశా కోస్ట్‌గార్డ్ స్టేషన్లను సమన్వయం చేయడంతో పాటు, సముద్ర సరిహద్దుల దృష్ట్యా బంగ్లాదేశ్, మయన్మార్ కోస్ట్‌గార్డ్‌లను కూడా అప్రమత్తం చేశారు. ఈ ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. మెరైన్ పోలీస్, కోస్ట్‌గార్డ్, నేవీ దళాలతో సమన్వయం చేసుకుంటూ గాలింపు చర్యలను మరింత విస్తృతం చేయాలని ఆదేశించారు. మత్స్యకారులను సురక్షితంగా తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని, కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. మరోవైపు మత్స్యశాఖ, కోస్ట్‌గార్డ్ అధికారులు బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి ధైర్యం చెప్పారు.

నామినేషన్లు వేయడానికి కోర్టు ఆర్డర్లు కావాలా?: విడదల రజని ధ్వజం

"ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగి గెలిస్తే.. దాన్ని గెలుపు అంటారు. పారదర్శకంగా ఎన్నికలు జరిగితే టీడీపీ ఓటమి ఖాయం. పంచాయతీ ఎన్నికల్లో అరాచకాలు సృష్టిస్తున్నారు. ఏపీలో ప్రజాస్వామ్యం ఎక్కడుంది. ప్రజాస్వామ్యాన్ని చంపేస్తున్నారు" అని విమర్శించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియపై కూడా ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత దారుణమైన, దుర్మార్గమైన ఎన్నికలు ఎప్పుడు చూడలేదు. అభ్యర్థులు ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేయాలంటే కోర్టు ఆర్డర్ కావాలా? కోర్టు నుంచి ఆర్డర్ వస్తేనే అభ్యర్థుల చేత నామినేషన్ దాఖలు చేయిస్తామని ఎలక్షన్ అధికారులు, పోలీసులు చెప్పటం సిగ్గుచేటు" అని రజని మండిపడ్డారు. ప్రజలకు చూపించడానికి ప్రభుత్వానికి ఏమీ లేదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతోనే గందరగోళం సృష్టిస్తున్నారని ఆమె ఆరోపించారు.

తెలంగాణ మ

బరితెగించిన భూబకాసురులు..

వృద్ధుడి కారుకు నిప్పు!

కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ అక్రమ రహదారి నిర్మాణం..

అడ్డుకున్నందుకు కక్షసాధింపు

గతంలోనూ ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేసినా స్పందించని ఖాకీలు..

నేడు ఆస్తి ధ్వంసం!

నలుగురిపై అనుమానం.. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామన్న ఉలిందకొండ ఎస్సై





నంది పత్రిక కర్నూలు ప్రతినిధి అధికార బలం, ధన మదంతో భూబకాసురులు బరితెగించారు. న్యాయస్థానం ఉత్తర్వులను సైతం లెక్కచేయకుండా ఒక 74 ఏళ్ల విశ్రాంత ప్రభుత్వ అధికారిని మానసికంగా, ఆర్థికంగా కుంగదీసేందుకు కిరాతకానికి ఒడిగట్టారు. తోటలో నిలిపి ఉంచిన ఆయన కారుకు నిప్పంటించి బూడిద చేసిన ఘటన కర్నూలు జిల్లా ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపుతోంది.



అసలేం జరిగింది?.. తోటలో నిలిపిన కారు దగ్ధం

కర్నూలు నగరంలోని బి.క్యాంప్ ఏపీహెచ్‌బీ కాలనీకి చెందిన విశ్రాంత ఫారెస్ట్ రేంజ్ అధికారి కె. నసీరుద్దీన్ (74) ఈ నెల 19న బ్యాంకు పని నిమిత్తం తన టాటా జెటా (ఆ్రా 21 ా 1440) కారులో ఉలిందకొండకు బయలుదేరారు. మార్గమధ్యంలో కల్లూరు మండలం చెట్లమల్లాపురం సమీపంలో కారులో స్వల్ప సాంకేతిక లోపం తలెత్తడంతో, భద్రత దృష్ట్యా సమీపంలోని తన మామిడి తోటలో కారును నిలిపి ఉంచారు. మరుసటి రోజు మెకానిక్‌ను సంప్రదించగా ఆదివారం వచ్చి గ్యారేజీకి తీసుకెళ్తానని చెప్పడంతో కారు తోటలోనే ఉండిపోయింది. ఈ క్రమంలో ఈ నెల 22వ తేదీ సాయంత్రం 6:45 గంటల సమయంలో తోటలో పనిచేసే కూలీ కె. మద్దిలేటి ఫోన్ చేసి కారు మంటల్లో కాలిపోతోందని సమాచారం అందించారు. బాధితుడు హుటాహుటిన వెళ్లి చూసేసరికి కారు పూర్తిగా కాలి బూడిదైపోయింది.

భూవివాదమే కారణమా?.. కోర్టు ఆదేశాలకు తూట్లు

ఈ దారుణం వెనుక కొంతకాలంగా నడుస్తున్న భూవివాదమే ప్రధాన కారణమని స్పష్టమవుతోంది. చెట్లమల్లాపురం సర్వే నంబర్లు 235/2, 235/3, 236/1ఖీలలో తనకున్న భూమిలో 6.35 ఎకరాల మామిడి తోటను 2020లో విశ్రాంత ఎస్పీ ఎన్. రాజశేఖర్ రావు దంపతులకు నసీరుద్దీన్ విక్రయించారు. ఆ తర్వాత వారి నుండి పెదకోట్ల హరికృష్ణ ఈ భూమిని కొనుగోలు చేశారు. అయితే, హరికృష్ణ దంపతులు భూమిపై హక్కులు కోరుతూ వేసిన తాత్కాలిక ఇంజంక్షన్ పిటిషన్‌ను (ఎ.ూా. చీశీ. 215/2024) కర్నూలు కోర్టు 2025 నవంబర్ 20న కొట్టివేసింది. హైకోర్టు సైతం కింది కోర్టు ఉత్తర్వులను సమర్థించింది.అయినప్పటికీ, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ గత నెల 14న పెదకోట్ల హరికృష్ణ (ూా1), ఎన్. శ్రావణ్ (ూా2) మరికొందరు తన భూమిలోకి అక్రమంగా చొరబడి, ఫెన్సింగ్ స్తంభాలను ధ్వంసం చేసి, జేసీబీలతో కందకాలు తవ్వి అక్రమంగా రోడ్డు వేశారని బాధితుడు ఆరోపిస్తున్నారు. తన ఫామ్‌హౌస్ తాళాలు పగులగొట్టి వారి తాళాలు వేసుకున్నారని, అడ్డుకుంటే చంపేస్తామని బెదిరించారని నసీరుద్దీన్ కర్నూలు స్పెషల్ మొబైల్ కోర్టులో ప్రైవేట్ ఫిర్యాదు సైతం దాఖలు చేశారు.

నలుగురిపై అనుమానం.. పోలీసుల తీరుపై విమర్శలు

ఇది ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదం కాదని, తన పొరుగు భూస్వామి పెదకోట్ల హరికృష్ణతో పాటు ఆయన వద్ద పనిచేసే అసిస్టెంట్ ఎన్. శ్రవణ్, వాచ్‌మెన్ కురువ బీసన్న, కూలీ షేక్షావలిలే పక్కా పథకం ప్రకారం కారుకు నిప్పంటించారని ఆదివారం (నవంబర్ 23) ఉలిందకొండ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో నసీరుద్దీన్ పేర్కొన్నారు.

గతంలోనే తనకు ప్రాణహాని ఉందని, దాడికి యత్నించారని అక్టోబర్ 17న ఉలిందకొండ పోలీసులకు, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా ఖాకీలు ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల ఉదాసీనత వల్లే దుండగులు మరింత రెచ్చిపోయి, నేడు తన కారును తగలబెట్టే స్థాయికి తెగబడ్డారని ఆయన వాపోయారు. 74 ఏళ్ల వయసులో గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న తనకు ప్రాణరక్షణ కల్పించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పోలీసుల వివరణ: ఈ ఘటనపై ఉలిందకొండ ఎస్సైని వివరణ కోరగా.. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, ఘటనపై అన్ని కోణాల్లో లోతుగా విచారణ జరుపుతున్నామని తెలిపారు.



శ్రీ పూదోట మఠం నందు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం.



బేతంచెర్లనవంబర్24(నందిపత్రిక). కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బేతంచెర్ల పట్టణం నందుగల శ్రీ పూదోట లింగావధూత స్వామి వారి ఆశ్రమం (పూదోట మఠం) నందు మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు సామూహిక సత్యనారాయణ వ్రతము సాయంకాలం 6 గంటల నుండి జ్వాలతోరణము,మరియు పల్లకి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిగాయి. భక్తులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్య క్రమాలను జయప్రదం చేశారు. శ్రీ పూదోట మఠం ముఖ్య నిర్వాహకులలో ఒకరైన గుండా గోపాల్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. శ్రీ పూదోట మఠం నిర్వాహక కమిటి బేతంచెర్ల వారు, భక్తులకు ఎటువంటి లోటు లేకుండా, కార్తీక పౌర్ణమి కార్య క్రమాలను జయప్రదం చేశారు.

నగర ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టండి.

నీటి వృథా లేకుండా పైప్‌లైన్ లీకేజీలను తక్షణమే అరికట్టాలి. కమిషనర్ ఎం.జయకృష్ణ.



తిరుపతి బ్యూరో చీఫ్ నవంబర్ 24 నంది పత్రిక నగర ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ ఆదేశించారు. అలిపిరి సమీపంలోని కళ్యాణి ఫిల్టర్ హౌస్, జూ పార్క్ మార్గంలో నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీలను మంగళవారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజీలు గుర్తించిన వెంటనే మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని సూచించారు. నీటి వృథాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ల ద్వారా నీరు వృథాగా పోకుండా క్షేత్రస్థాయిలో సిబ్బంది నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు నిరంతరాయంగా, సక్రమంగా త్రాగునీటిని అందించడమే లక్ష్యంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో భూగర్భ జలాలను పెంచేందుకు వీలుగా ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించి, మరింత మెరుగ్గా పనులు చేపట్టాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. కమిషనర్ వెంట నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

సక్రమంగా ఉన్నా నామినేషన్లు తిరస్కరించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే.





వైయస్ జగన్ అంటే మీకెందుకు భయం...

జగన్ ప్రజాబలం పై కూటమి వణుకు.

నామినేషన్లు తిరస్కరించడం పై రెడ్యం సోదరుల ధర్నా.

దీనిని ఎలక్షన్ అంటారా? నామినేట్ చేసుకోండి.

తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం.

ఖాజీపేట (నంది పత్రిక) నవంబర్ 24 గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లు ఎన్నికలు జరిగితే తమకు డిపాజిట్లు దక్కవని తెలిసి... వైయస్ జగన్ సైన్యం పోటీ చేస్తే విజయ పరంపర కొనసాగుతుందని సక్రమంగా ఉన్న నామినేషన్లను ఎన్నికల అధికారులను,పోలీసులను అడ్డుపెట్టుకొని తిరస్కరించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకపడ్డారు. ఖాజీపేట మండలం, చెముళ్ళపల్లె క్లస్టర్ లో నామినేషన్లు అన్నిటిని తిరస్కరించడంతో రెడ్యం , ఆయన సోదరుడు వైయస్సార్ సిపి నేత,కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి,వైయస్సార్ సిపి శ్రేణులతో కలసి మంగళవారం నామినేషన్ కేంద్రం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్యం సోదరులు మాట్లాడుతూ పోలీసు అధికారులు,ఎన్నికల అధికారులు అధికార పార్టీకి అమ్ముడు పోయి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆయన మండిపడ్డారు.ఇక్కడ డ్యూటీలో ఉన్న బద్వేల్ ఎస్సై జయ రాములు ఓవరాక్షన్ సహించరానిదన్నారు.రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి పై దౌర్జన్యం చేయడం,చెముళ్ళపల్లె మాజీ సర్పంచ్ వేమిరెడ్డి గురువిరెడ్డిని కొట్టడం, వైయస్సార్ సిపి శ్రేణుల పై దాడి చేయడం ఎస్.ఐ వృత్తి కే కలంకమన్నారు. తక్షణం ఎస్.ఐ ని సస్పెండ్ చేయాలని... ఎన్నికల విధులనుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. టిడిపి గూండాలు,పోలీసులు, ఎన్నికల అధికారులు ఒక్కటై దౌర్జన్యకాండ కొనసాగించినా పోరాటం చేసిన వైయస్సార్ సిపి శ్రేణులకు,నేతలకు పాదాభివందనమని వారు పేర్కొన్నారు.నారా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లు చింతామణి శ్రీరంగనీతులు చెబుతారని ఆచరణలో అరాచకానికి, దౌర్జన్యాలకు ఓటు వేస్తారని ఇదేనా మీ నీతి అంటూ ధ్వజమెత్తారు.తాము చేసిన ప్రజా వ్యతిరేకతతో తమకు ప్రజల ఓట్లు వేయరని, డిపాజిట్లు దక్కవని భావించి సిగ్గు లేకుండా... దమ్ము, ధైర్యం లేక ప్రజాస్వామ్యాన్ని వివస్త్ర ను చేశారని ఆయన ఎద్దేవా చేశారు. వైయస్ జగన్ అంటే మీకెందుకు భయమని... జగన్ ప్రజాబలంపై కూటమి కెందుకు వణుకంటూ వారు మండిపడ్డారు. ఎప్పుడైనా వచ్చే ఎన్నికల్లో సూర్యుడు తూర్పున ఉదయించడం ఎంత వాస్తవమో వైయస్ జగన్ ముఖ్యమంత్రి కావడం అంతే వాస్తవమని వారు తేల్చి చెప్పారు. వీటిని ఎన్నికలంటారా ? ఎన్నికలు జరిపే దమ్ము, ధైర్యం లేనప్పుడు నామినేట్ చేసుకోవాలని వారు స్పష్టం చేశారు.టిడిపి, కూటమి అరాచకాలపై వడ్డీతో సహా మూల్యం చెల్లిస్తామని రెడ్యం సోదరులు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



శ్రీ భీర లింగేశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయండి.



నంది పత్రిక గడివేముల ఉమ్మడి కర్నూలు జిల్లా కేంద్రం పెదపాడు రోడ్డు లో ఏపీ మోడల్ స్కూల్ పక్కన సుమారు 2.50 కోట్ల రూపాయలతో నిర్మించిన శ్రీ భీర లింగేశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యుడు కె పాపారాయుడు తెలిపారు. ఈ నెల 27,28,29 మూడు రోజులపాటు శ్రీ బీర లింగేశ్వర స్వామి ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలుపుతూ 27వ తేదీ శుక్రవారం ఉదయం గణపతి పూజ, పుణ్య హవాచము, రిత్విక్ వరణము, యాగశాల ప్రవేశం, రక్షాబంధనము, గణపతి హోమము, మొదలగు పూజలు చేసి హారతి తీర్థ ప్రసాదములు అందించగలరని తెలిపారు. శనివారం 28వ తేదీ ఉదయం ప్రాతఃకాల పూజ, పూర్వక విశేష అభిషేకం, మూలమంత్ర హోమము, మొదలగు పూజలు చేసి హారతి తీర్థప్రసాదములు ప్రసాదించబడునని తెలిపారు. ఆదివారం 29వ తేదీ ఉదయం ధనుస్సు లగ్నం శుభ పుష్యరాంశమందు, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ధ్వజ ప్రతిష్ట, ప్రతిష్టాంగ హోమము, కళాన్యాసము, కక్ష జ్వాల బలిహరణము, దేను దర్శనము, పూర్ణాహుతి, మంగళహారతి ప్రత్యేక పూజలు చేసి పురోహితులు విరివింటి కృష్ణమూర్తి శర్మ, తోటపల్లి వెంకట గురురాజు ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదములు ప్రసాదింపబడునని తెలిపారు. శ్రీ బీర లింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం కీర్తిశేషులు డాక్టర్ పుల్లన్న ఎంతో ఎనలేని కృషి చేయడం ఆయన ఆశయం నేటితో పూర్తయిందని జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. పాపారాయుడు తెలిపారు. అలాగే బీర లింగేశ్వర స్వామి ఆలయానికి ఒకటిన్నర ఎకరం స్థలము విరాళంగా దానం చేసిన పాల సుంకన్న సహకారంతో నేడు ఈ దేవాలయం ప్రతిష్ట కార్యక్రమానికి రూపు దిద్దుకున్నదని చెప్పవచ్చని ఆయన తెలిపారు. ఈ దేవాలయం పూర్తి కావడానికి జిల్లా కురువ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.కె రంగస్వామి ఉమ్మడి కర్నూలు జిల్లా కురవ సంఘం నాయకులతో కలసి మెలసి ఉమ్మడిగా ఉండి నేడు ఈ దేవాలయం ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. కనుక ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ కులస్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ బీర లింగేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టను విజయవంతం చేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. పాపారాయుడు కురువ కులస్తులందరిని ప్రార్థిస్తూ అభ్యర్థించారు.



షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో ఘనంగా గురు నానక్ జయంతి వేడుకలు

ఖాజీపేట, (నంది పత్రిక) నవంబర్ 24: వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట బస్టాండ్ కూడలిలో ఖాజీపేట ఫ్రెండ్స్ సేవా సంఘం అధ్యక్షుడు, సూక్ష్మ నిర్మాణాల కళాకారుడు, కవి షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో గురు నానక్ దేవ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు నానక్ దేవ్ జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా షేక్ హాజీ గౌస్ మాట్లాడుతూ, గురు నానక్ దేవ్ జీ సిక్కు మత స్థాపకుడిగా, గొప్ప ఆధ్యాత్మిక గురువుగా, తత్వవేత్తగా, సమాజ సంస్కర్తగా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. మానవులందరూ సమానమేనని, ప్రేమ, దయ, సేవ, సత్యం ప్రతి మనిషి జీవితంలో నిత్యమూ ఆచరించాల్సిన విలువలని ఆయన బోధించారని తెలిపారు.చిన్నతనం నుంచే ఆధ్యాత్మిక చింతన, మానవతా భావాలు కలిగిన గురు నానక్ దేవ్ జీ దేవుడు ఒక్కడేనని, కుల, మత, భాష, ప్రాంత భేదాలు లేకుండా అందరూ సమానంగా జీవించాలని సందేశమిచ్చారని పేర్కొన్నారు. ఆయన బోధించిన మూడు ముఖ్యమైన సూత్రాలైన దేవుని నామస్మరణ, నిజాయితీగా కష్టపడి సంపాదించడం, సంపాదించిన దానిని ఇతరులతో పంచుకోవడం ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని సూచించారు.గురు నానక్ దేవ్ జీ చూపిన మానవతా మార్గం నేటి సమాజానికి ఎంతో అవసరమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రచయిత షేక్ ఇంతియాజుద్దీన్, ఈ. మహమ్మద్ హుస్సేన్, అయ్యవారయ్య, ఎరికల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 24: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామానికి సమీపంలో లింగాపురం మెట్ట వద్ద మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో కైప శివకృష్ణ (35) అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. సంత జుటూరు గ్రామానికి చెందిన కైప శివకృష్ణ లింగాపురం పరిసరాల్లో జొన్న చేనుకు నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా ఆత్మకూరు నుండి నంద్యాలకు వస్తున్న ఏపీ 39 యు జి 4099 నెంబర్ గల బస్సు ద్విచక్ర వాహనంపై వస్తున్న శివకృష్ణకు తగిలిందని తెలుస్తోంది. దీంతో శివకృష్ణ ద్విచక్ర వాహనంపై నుండి కింద పడడంతో తల వెనుక భాగంలో బలంగా రక్త గాయాలు కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడు శివకృష్ణకు ఒక కూతురు కొడుకు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ సంఘటన చేసిన వెంటనే శివకృష్ణ భార్య సంఘటన స్థలానికి చేరుకొని బోరున రోదించింది ఈ సంఘటన తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఎస్ఐ జగన్మోహన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపీపీకి సన్మానం



కొత్తపల్లి – నంది పత్రిక : మండల నూతన ఎంపీపీగా ఎన్నికైనా పెరుగు నాగలక్ష్మీ రెడ్డిని శివపురం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు కలసి మంగళవారం మండలంలోని పాత మాడుగుల గ్రామంలో పూలమాలలు, దుశ్శాలువలతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని శివపురం గ్రామంలోని సమస్యలతో పాటు ఆయా గ్రామాలలో ఉన్న సమస్యలను వారు ఆయన దృష్టికి తీసుకు వాచ్చారు. అధికారులతో చర్చించి ఏఏ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయో వాటిని పరిస్కరించే దిశగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. మండల అభివృద్ధికోసం ప్రత్యేక కృషి చేస్తామన్నారు.

రైతులకు శిక్షణ కార్యక్రమం



కొత్తపల్లి – నంది పత్రిక : మండలంలోని నందికుంట గ్రామంలో పత్తి ఉత్పాదకత మిషన్ గురించి శాస్త్రవేత్తలతో రైతు శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఆగ్రానామీ శాస్త్రవేత్త అశోక్ కుమార్ మాట్లాడుతూ రైతులు పత్తి పంటలో అధికంగా ఉత్పాదకత రావడం కోసం రైతులు మెలుకువలు పాటించాలన్నారు. పత్తిలో రకాలు, అధిక సాంద్రత, నిర్వహణ పనులు గురుంచి అవగాహన కల్పించారు. పత్తిలో వచ్చే గులాబీ రంగు కాండం తోలుచు పురుగు గురించి వాటి నివారణ చర్యలు. పత్తిలో వచ్చే వివిధ పురుగులు, తెగుల్లు గురించి కీటక శాస్త్రవేత్త మంజునాథ్ రైతులకి క్షుణ్ణంగా వివరించారు. అదేవిధంగా రబీ పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంటలకి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. పంటలను నిరంతరం పరిశీలిస్తూ పురుగుల ఉధృతిని గుర్తించాలని. జీవ నియంత్రణ పద్ధతులు, పసుపు, నీలం రంగు జిగురు అట్టలు, లింగాకర్షక బుట్టలను వినియోగించాలని సూచించారు. ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా రైతులు ఎరువులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డివిజన సహాయ వ్యవసాయ సంచాలకులు కె. హేమలత, మండల వ్యవసాయ అధికారి అమిరున్నీసా బేగం, వ్యవసాయ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.



యుటిఎఫ్ వెలుగోడు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్. కోటయ్య, జేఎండీ రఫీ



వెలుగోడు, నవంబర్ 24 (నంది పత్రిక): వెలుగోడు పట్టణంలోని స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం మండల నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల పరిశీలకుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం. నాగస్వామి నాయక్ సమక్షంలో ఈ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వి. రామకృష్ణ, అధ్యక్షులుగా ఎన్. కోటయ్య, సహాధ్యక్షులుగా ఎన్. జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా జేఎండీ రఫీ, కోశాధికారిగా ఫకీర్ అహ్మద్ ఎన్నికయ్యారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోటయ్య, రఫీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు తక్షణమే 29 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నామినేషన్ల పరిశీలన

కొత్తపల్లి – నంది పత్రిక : ఈనెల 21 వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు 12 గ్రామపంచాయతీలకు సర్పంచు, వార్డు మెంబర్ల స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ జరిగింది. వీటికి మంగళవారం రోజున స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు ఎన్నికల అధికారి దాసరి మేరి అధ్యక్షతన నామినేషన్ల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. కాగా 12 గ్రామ పంచాయతీలకు గాను 85 మంది సర్పంచు అభ్యర్థులు స్థానాలకు, 315 మంది అభ్యర్థులు వార్డుమెంబర్లుగా నామినేషన్లు ధాఖలు చేశారు. వీటిని క్షుణ్ణంగా పరిశీలించగా అన్నింటిని ఆమోదించినట్లు ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో ఎన్నికల రీటర్నింగ్ అధికారులు సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, డీప్యూటీ ఎంపీడీఓ సుబ్బారావు ఉన్నారు.

సంతాన లక్ష్మి ప్రత్యేక పూజ, ఒడిబియ్యం కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



పాణ్యం . నవంబర్ 24 . (నంది పత్రిక):నంద్యాల జిల్లా పాణ్యం మండలం, ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం కార్తీక మాస పౌర్ణమి సందర్భంగా సంతానం లేని మహిళలకు సంతాన లక్ష్మి పూజ, ఒడిబియ్యం కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఆలయాన్ని సందర్శించి శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆలయ అర్చకులు, ఈ.ఓ. నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి వేదాశీర్వచనం అందించారు. అనంతరం ఆమె ఒడిబియ్యం కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకొని, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నాగపుల్లయ్య శర్మ కుటుంబ సభ్యులు గత 8 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం. కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలకు వివిధ ప్రాంతాల నుండి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడం, భక్తులు ఆలయ ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకోవడం సంతోషం అన్నారు. ఆలయ మండపంలో ప్రధాన అర్చకులు కంపమల్ల సుబ్బ సత్యనారాయణ శర్మ, అర్చకులు కంపమల్ల సుబ్బకృష్ణ శర్మ వేదమంత్రోచ్ఛారణల మధ్య మహిళలకు ఒడిబియ్యం పోసి, అందరికీ సంతాన ప్రాప్తి కలగాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ.యం.రామకృష్ణ, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, స్థానిక నాయకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

అధికారులు సమన్వయంతో అప్రమత్తంగా పనిచేయాలి



కడప, బ్యూరో చీఫ్ నవంబర్ 24 నంది పత్రిక: జిల్లాలో మూడు విడతలుగా నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్, అదే రోజు జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.

మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధి మీనా, జిల్లా పంచాయతీ అధికారి రామచంద్ర తదితరులు పాల్గొనగా... జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తన ఛాంబర్ నుండి విసిలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించి, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పోలింగ్ సిబ్బంది, సామగ్రి పంపిణీ, రవాణా, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు, వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలను అరికట్టేందుకు నిరంతరం నిఘా ఉంచాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.



గుడిసె అంటుకొని ఐదేళ్ల బాలుడు సజీవ దహనం





కొత్తపల్లి – నంది పత్రిక : మండలంలోని బలపాలతిప్ప గ్రామంలో ప్రమాదవశాత్తు గుడిసె అంటుకొని ఐదేళ్ల బాలుడు సజీవ దహనం అయ్యాడు. గ్రామానికి చెందిన కాట్రాజ్ ఈరన్న భారతమ్మ అనే గిరిజన దంపతులకు ఇద్దరు కుమారులు కలరు. మంగళవారం మధ్యాహ్నకాల సమయంలో ఐదేళ్ల ధర్మ కిరణ్ అనే బాలుడు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు గుడిసె నిప్పు అంటుకుంది. తల్లి బట్టలు ఉతికేందుకు బయటకు వెళ్ళింది. ఒక్కసారిగా గుడిసె నిప్పుంటుకొని భారీ పొగలు రావడంతో గమనించిన తల్లిదండ్రులు బంధువులు చుట్టుపక్కల వారు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అంతలోపే ఘోరం జరిగిపోయింది. బాలుడు ధర్మ కిరణ్ బయటికి రాలేక సజీవ దహనం అయ్యాడు. కళ్ళముందే కన్న బిడ్డ అగ్నికి ఆహుతి అవుతుదండతో తల్లిదండ్రులు బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు

సూక్ష్మ నిర్మాణాల కళాకారుడిగా, కవిగా, సేవా కార్యక్రమాల నిర్వాహకుడిగా ఖాజీపేట యువకుడు షేక్ హాజీ గౌస్ ప్రత్యేక గుర్తింపు

కళా ప్రతిభతో పాటు సేవా గుణం.. రక్తదానంలోనూ ముందంజ.. భవిష్యత్తులో గ్రంథాలయం, మ్యూజియం ఏర్పాటు చేయాలన్న ఆశయం!



ఖాజీపేట, (నంది పత్రిక) నవంబర్ 24 వైఎస్సార్ కడప జిల్లా: ఖాజీపేట మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో చిన్న మెడికల్ స్టోర్ నిర్వహిస్తున్న షేక్ హాజీ గౌస్ తనలోని విభిన్న ప్రతిభాపాటవాలతో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. పేదరికంలో పుట్టి పెరిగినప్పటికీ చిన్ననాటి నుంచే జీవితంలో ఏదో ఒకటి సాధించాలనే పట్టుదలతో ముందుకు సాగుతున్నారు.మెడికల్ స్టోర్‌లో వ్యాపారం లేని ఖాళీ సమయాల్లో అట్టముక్కలతో చిన్న చిన్న బొమ్మల నుంచి పెద్ద పెద్ద సూక్ష్మ నిర్మాణాల వరకు అద్భుతమైన కళారూపాలను రూపొందించడం ఆయనకు అలవాటు. ఆయన తయారుచేసిన కళారూపాలను చూసిన మండల ప్రజలు ఎంతో అభినందిస్తూ ఆయనలోని ప్రతిభను ప్రశంసిస్తున్నారు.ఒక సందర్భంలో ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహ్మద్ గారిని కలిసిన హాజీ గౌస్, తాను రూపొందించిన కళారూపాలను చూపించి వాటి గురించి వివరించారు. ఆయన కళా నైపుణ్యాన్ని గుర్తించి షేక్ హాజీ గౌస్ ను సూక్ష్మ నిర్మాణాల కళాకారుడిగా అభినందించి ప్రోత్సహించారు. కళారంగంతో పాటు సాహిత్యంపై కూడా ఆయనకు ప్రత్యేక ఆసక్తి ఉంది. ఖాళీ సమయాల్లో చిన్న చిన్న వ్యాసాలు, కవితలు రాస్తూ తన రచనా నైపుణ్యాన్ని పెంపొందించుకుంటున్నారు. ఆన్‌లైన్‌లో నిర్వహించే వివిధ కవితా పోటీల్లో పాల్గొని, ఇచ్చిన అంశాలపై కవితలు రచించి విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా ఎన్నో ప్రశంసాపత్రాలు, గుర్తింపు పొందారు.

సేవా కార్యక్రమాల్లో ముందంజ 2023 సంవత్సరం నుంచి తన స్నేహితులతో కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం 'ఖాజీపేట ఫ్రెండ్స్ సేవా సంఘం'ను స్థాపించి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ పేదలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు.నా కుమారుడు షేక్ ముహమ్మద్ హుస్సేన్, కుమార్తె షేక్ ఆయేషా హుమేరా చిన్నతనం నుంచే సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, తన చేతనైనంతగా ఇతరులకు సహాయం చేస్తూ వస్తున్నారు. అలాగే నేను రక్తదానం చేస్తున్నటువంటి గుర్తించి హిందూపురం కి చెందిన ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు మరియు మానవత రక్తదానం అధ్యక్షులు కె ఎం ఉమర్ పారు ఖాన్ గారు 'ఖాజీపేట షహీద్ టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం' అధ్యక్షుడిగా నియమించారు. 19/07/2026 వ తేదీన రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినాను.అంతేకాకుండా ఇప్పటివరకు స్వయంగా 14 సార్లు రక్తదానం చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.

చరిత్ర, సాహిత్యం, మహనీయులపై ప్రత్యేక అభిమానం భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులు, కవులు, మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం, వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం ఆయనకు ఎంతో ఇష్టం. పురాతన నాణేలను సేకరించడంతో పాటు చరిత్రకు సంబంధించిన పుస్తకాలు, కథల పుస్తకాలను కూడా సేకరిస్తున్నారు. 2025 జనవరి 26న స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర పుస్తకాలు, కథల పుస్తకాలు, ఇతర చరిత్ర పుస్తకాలతో సుమారు 200 పుస్తకాలతో ఖాజీపేట బస్టాండ్ సమీపంలోని తన మెడికల్ స్టోర్ వద్ద ప్రదర్శనకు ఉంచారు. ఈ కార్యక్రమం ద్వారా చరిత్ర పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే ప్రయత్నం చేశారు.ఇప్పటివరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని పలు అవార్డులు, పురస్కారాలు, సన్మానాలు అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పురస్కారాన్ని సైతం పొందినట్లు తెలిపారు.

భవిష్యత్తులో గ్రంథాలయం, మ్యూజియం ఏర్పాటు లక్ష్యంతనకు 60 సంవత్సరాలు నిండే సమయానికి ఒక చిన్న గ్రంథాలయాన్ని, మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలన్నది తన చిరకాల ఆశయమని హాజీ గౌస్ తెలిపారు. తాను సేకరించిన పురాతన నాణేలు, చారిత్రక వస్తువులు, పుస్తకాలను భవిష్యత్తు తరాలకు అందుబాటులో ఉంచి, విజ్ఞానాన్ని పంచాలన్నదే తన సంకల్పమని వివరించారు. కళను కేవలం అభిరుచిగా కాకుండా, సేవను జీవిత లక్ష్యంగా భావిస్తూ, సాహిత్యం, చరిత్ర, రక్తదానం, సామాజిక సేవ వంటి విభిన్న రంగాల్లో తనదైన ముద్ర వేస్తున్న ఖాజీపేట యువకుడు షేక్ హాజీ గౌస్ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #D.NO.: 1-639-1-7-11, NEAR NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPARI, ANANTHAPURAMU, ANDHRA PRADESH-515411, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6831. Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

గుంపర్ మాదిన్నె పంచాయతీలో వైఎస్ఆర్సిపి ప్రచార హోరు రాజశేఖర్ రెడ్డి విజయమే లక్ష్యంగా కదిలిన ప్రజా సమూహం.



సిరివెళ్ల (నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని గుంపర్ మాదిన్నె గ్రామపంచాయతీ ఎన్నికల సమరం ముగింపు దశకు చేరుకోవడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ప్రచారం హోరుగా జరిగింది. గుంపర్ మాన్ దీన్నే గ్రామపంచాయతీ వైఎస్ఆర్సిపి సర్పంచ్ అభ్యర్థి పోటీ చేస్తున్న వరికుటి రాజశేఖర్ రెడ్డి విజయమే పార్టీ శ్రేణులు ముఖ్య నాయకులు మమరంగా శ్రమిస్తున్నారు. చివరి రోజు కావడంతో నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉత్కంఠభరితంగా మారింది సీనియర్ నేతల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం కొనసాగింది. గుంపర్ మందిన్నే, రాజనగరం, గాంధీనగరం గ్రామాలలో వైఎస్ఆర్సిపి శ్రేణులు కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ రాజశేఖర్ రెడ్డి కి మద్దతుగా ఓట్లను అభ్యర్థించారు. గ్రామ ఓటర్లందరూ తమ అమూల్యమైన ఓటును వైఎస్ఆర్సిపి అభ్యర్థి వరికుటి రాజశేఖర్ రెడ్డికి కేటాయించిన మంచం గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధే ధ్యేయం..

ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపుతా..
ఆదర్శ పంచాయతీగా నాగిరెడ్డిపల్లిని తీర్చిదిద్దుతా..
నాగిరెడ్డిపల్లె సర్పంచ్ అభ్యర్థిని తిమ్మసముద్రం పల్లవి
అధ్యాపక వృత్తి నుండి ప్రజాసేవ వైపు అడుగులు
మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ సతీమణిగా గుర్తింపు
ఒక్క సారి అవకాశం ఇవ్వాలని వినతి

నందలూరు (నందిపత్రిక ప్రతినిధి)నవంబర్ 24: దేశ ప్రగతికి గ్రామాలే పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాలను అన్ని రంగాలలోనూ అభివృద్ధి పథంలో నడిపించాలన్నదే తన ధ్యేయమని కూటమి బలపరిచిన నాగిరెడ్డిపల్లె సర్పంచ్ అభ్యర్థిని తిమ్మసముద్రం పల్లవి పేర్కొన్నారు. అధ్యాపకురాలిగా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన ఆమె రాజకీయ రంగం వైపు అడుగులు వేశారు. వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఆమె తనను సర్పంచ్ గా గెలిపించి ఆదరిస్తే తన పంచాయతీ పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కరించి నాగిరెడ్డి పల్లెను జిల్లాలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ముఖ్యంగా రోడ్లు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనతో పాటు అంగన్వాడి మరియు పాఠశాలల బలపడేతానికి కృషి చేస్తానన్నారు. పంచాయతీ పరిధిలో అక్షరాస్యత శాతాన్ని పెంచి ప్రతి ఒక్కరిని ఉన్నత విద్యావంతులుగా చూడాలన్నదే తన లక్ష్యమని అన్నారు. మాజీ సర్పంచ్ మరియు అన్నమాచార్య హై స్కూల్ కరస్పాండెంట్ సమ్మెట శివప్రసాద్ సతీమణిగా ప్రజల్లో గుర్తింపు పొందిన ఆమె ఉన్నత విద్యావంతురాలు కావడం చేత మేజర్ పంచాయితీ అయిన నాగిరెడ్డిపల్లె ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు సేవకురాలిగా పని చేస్తానని, తనను ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆడబిడ్డగా భావించి ఆదరించాలని కోరారు. కూటమి బలపరిచిన అభ్యర్థిని కావడం చేత ఎన్నికల్లో విజయం సాధిస్తే పంచాయతీ అభివృద్ధికి కావలసిన నిధులను సమీకరించుకోవడం తేలికవుతుందని, తద్వారా పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలని మరోమారు విన్నవించారు.





పదవుల కన్నా... ప్రజాసేవే మిన్న..

విజయం పై ధీమా మెజారిటీ పైనే ఫోకస్: కంపరాజు లక్ష్మీ ప్రియాంక రాజేష్ గౌడ్



శిరివెళ్ల (నంది పత్రిక)సిరివెళ్ల మండల పరిధిలోని మహదేవపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కంపరాజు లక్ష్మీ ప్రియాంక రాజేష్ గౌడ్ గారు విజయంపై ధీమా వ్యక్తం చేశారు. గతం నుండి పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేస్తూ మానవతా దృక్పథంతో గ్రామంలో చిరస్థాయిగా నిలిచిపోయే పనులు సైతం చేశామని మహదేవపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి లక్ష్మీ ప్రియాంక భర్త కంపరాజు రాజేష్ గౌడ్ పేర్కొన్నారు. గ్రామంలో మరింత అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే సర్పంచ్ గా ఘన విజయం అందించాలని మహదేవపురం మరియు పచ్చర్ల గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపరాజు లక్ష్మి ప్రియాంక రాజేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామం ఇంకా పలు రంగాలలో వెనుకబడి ఉన్నదని గ్రామ రెవెన్యూ సంపద దళారుల పాలు అయినదని గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మంచం గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో విజయం చేకూర్చాలని ఓటర్లను అభ్యర్థించారు. కులం చూడకుండా మతం చూడకుండా పార్టీలు చూడకుండా మరింత ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని మంచం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అధిక మెజారిటీతో విజయం అందించాలని పచ్చర్ల, మహదేవపురం గ్రామ ఓటర్లను కోరారు.

కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి తిథి ఎంతో మహిమాన్వితమైనది

ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ



రాజంపేట(నందిపత్రిక (ప్రతినిధి) నవంబరు 24 : పురాణాల ప్రకారం కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమితిథి ఎంతో మహిమాన్వితమైనదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు.పద కవితా పితామహులు శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యులు ఆరాధించిన తాళ్లపాక చెన్నకేశవ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం ఆయన ధార్మికోపన్యాసం చేశారు. జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ డాక్టర్ టి గోపి బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కార్తీక మాసంలో చేసే దీపారాధన మహిమను గురించి సోదాహరణంగా తెలియజేశారు.కార్తీక పౌర్ణమినే త్రిపురారి పౌర్ణమిగా పిలుస్తారని ఆయన వివరించారు. ఈరోజు నిర్వహించే దీపోత్సవాన్ని దేవ దీపావళిగా పిలుస్తారని, ఈరోజు చేసే దీపదానం, అన్నదానాలు విశేషమైన ఫలితాలిస్తయని ఆయన చెప్పారు.అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించి జ్ఞానమనే జ్యోతిని వెలిగించి మనిషిని సన్మార్గంలో నడిపించడానికి దీపాన్ని ప్రతీకగా భావిస్తామని మనిషి తనలోని అసూయ, ద్వేషాలనే చీకట్లను దూరం చేసుకున్న నాడే నిజమైన జ్ఞాన ప్రకాశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు భక్తులు పాల్గొన్నారు.

రాజంపేట మునిసిపల్ కౌన్సిలర్ గా డాక్టర్ నవీన్ పదవీ ప్రమాణం



రాజంపేట (నందిపత్రిక ప్రతినిధి) నవంబర్ 24: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ దగ్గుపాటి నవీన్ కుమార్ రాజంపేట మున్సిపాలిటీ సభా భవనంలో 10 వ వార్డు మునిసిపల్ కౌన్సిలర్ గా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. రాజంపేట సబ్ కలెక్టర్ మున్సిపల్ ఎన్నికల ప్రిసీడింగ్ అధికారి భావన వీరి చేత పదవీ ప్రమాణం చేయించారు. డాక్టర్ నవీన్ కుమార్ చాలా సంవత్సరాలుగా రాజంపేటలో ప్రజలకు దంత వైద్య సేవలు అందిస్తున్నారు.డాక్టర్ నవీన్ చాలా సంవత్సరాలుగా రాజంపేటలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. మొదటి ఈయన రాజంపేట మున్సిపాలిటీ చైర్మన్ పదవిని ఆశించారు. కానీ రిజర్వేషన్లలో రాజంపేటను బీసీ మహిళకు కేటాయించారు.

రాజంపేట మున్సిపల్ వైస్ చైర్పర్సన్గా షబ్రీన్ నూర్ ఏకగ్రీవం



రాజంపేట పుర పీఠంపై 'యువ రక్తం 'మహిళా శక్తి'కి పెద్దపీట వేసిన తెలుగుదేశం

రాజంపేట (నందిపత్రిక ప్రతినిధి) నవంబర్ 24: రాజంపేట పురపాలక సంఘం వైస్ చైర్పర్సన్ పదవి తెలుగుదేశం పార్టీ 9వ వార్డు కౌన్సిలర్ షబ్రీన్ నూర్ ను వరించింది. మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో 9వ వార్డు కౌన్సిలర్ షబ్రీన్ నూర్ ని కూటమి కౌన్సిలర్లు ఏకగ్రీవంగా వైస్ చైర్పర్సన్గా ఎన్నుకున్నారు.పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఈ ఎన్నిక ప్రక్రియలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్ వైస్ చైర్పర్సన్ పదవికి షబ్రీన్ నూర్ పేరును ప్రతిపాదించగా, 24వ వార్డు కౌన్సిలర్ నగిరిపాటి బాబు బలపరిచారు. అనంతరం కౌన్సిలర్లందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడంతో అధికారులు ఆమె ఎన్నికను అధికారికంగా ప్రకటించారు.

యువత, మహిళలు, మైనారిటీలకు పెద్దపీట:

రాజంపేట పురపాలిక పీఠంపై అత్యున్నత పదవులైన చైర్పర్సన్ డాక్టర్ దొంత గాయత్రి, వైస్ చైర్పర్సన్ షబ్రీన్ నూర్ రెండు స్థానాల్లోనూ యువతకు, ముఖ్యంగా మహిళలకు అవకాశం కల్పించడం విశేషం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ముస్లిం మైనారిటీలకు రాజకీయంగా పెద్దపీట వేస్తూ ఈ అవకాశం కల్పించడంపై కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు.ఎన్నిక అనంతరం నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు, రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, కడప జిల్లా టీడీపీ ఎలక్షన్ కోఆర్డినేటర్ గుణపాటి దీపక్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు ఎల్లటూరి శ్రీనివాస్ రాజు తదితరులు మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసి నూతన చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ మరియు కౌన్సిలర్లందరికీ పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

చమర్తి సారథ్యంలో పట్టణాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం:

అనంతరం కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ దొంత గాయత్రి, వైస్ చైర్పర్సన్ షబ్రీన్ నూర్ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి, ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజుకి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు సారథ్యంలో, వారి విలువైన సూచనలు, సలహాలతో కౌన్సిలర్లందరినీ కలుపుకుని రాజంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, మౌలిక వసతుల కల్పనకు, సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



దీపదానం ఉసిరి పూజలకు విశిష్టత

శివకేశవులకు ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి





బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 24: కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి తిథినే కార్తీక పౌర్ణమి అంటారు ఈ కార్తీకమాసం శివకేశవులకు ప్రీతికరమైన మాసంగా పేర్కొంటారు కార్తీక పౌర్ణమి రోజున చేసే దీపదానం, నది స్నానం ఉసిరి పూజలకు ఎంతో విశిష్టత ఉంది. పురాణం ప్రకారం శివుడు త్రిపురాసురులను సంహరించాడని అందుకే ఈ పౌర్ణమిని త్రిపుర పౌర్ణమి అని కూడా అంటారని పురాణాలు పేర్కొంటున్నాయి. కార్తిక పౌర్ణమి రోజున వెలిగించే ఒక దీపం ఫలితాన్ని ఇస్తుందని పెద్దలు చెబుతుంటారు తెల్లవారుజామున భక్తులు నదిలో చెరువుల్లో పుణ్యస్నానం చేశారు. కార్తీక పౌర్ణమి నాడు ఉసిరి చెట్టు కింద శ్రీహరి ఉంటాడని భక్తులు నమ్ముతారు అందుకే ఉసిరి చెట్టు కింద దీపం వెలిగించి ఉసిరికాయలను దానం చేస్తారు శివుడిని మారేడు జలాలతో పూజలు చేస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఎంతో విశిష్టత ప్రాముఖ్యత కలిగిన ఈ కార్తీక పౌర్ణమి రోజును భక్తులు భక్తిశ్రద్ధలతో పండుగ వాతావరణం లో జరుపుకున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న శివాలయాల్లో కార్తీక పౌర్ణమి పూజలు వైభవంగా జరిగాయి. మండల పరిధిలో ఉన్న ఓంకార సిద్దేశ్వర స్వామి దేవస్థానం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళా భక్తులచే సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు పంచభూగ్గల కోనేరు నందు స్నానమాచరించి అశ్వత్థామ కట్టపై కార్తిక దీపాలు వెలిగించి, సిద్దేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకము అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బండి ఆత్మకూరు గ్రామం తో పాటు సింగవరం, సోమయాజుల పల్లె ,ఈర్నపాడు, లింగాపురం ,గాలి చెన్నయ్యపాలెం ,ఎర్రగుంట్ల ,కరిమిద్దల గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఓంకార పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ గావించారు. పుణ్యక్షేత్రంలో జ్వాలాతోరణం అత్యంత వైభవంగా జరిగింది. ఓంకార పుణ్యక్షేత్రంతోపాటు శివ నంది కృష్ణానది పుణ్యక్షేత్రాలను భక్తులు సందర్శించి పూజలు నిర్వహించారు. ఓంకార దేవస్థానం చైర్మన్ అల్లే చిన్నారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తోపాటు ధర్మకర్తల మండలి సభ్యులు అర్చకులు పాల్గొన్నారు.



జీనపల్లె గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యం

వైసిపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి షేక్ పెద్ద దస్తగిరి.



శిరివెళ్ళ–(నంది పత్రిక)సిరివెళ్ల మండల పరిధిలోని జీనపల్లెగ్రామ పంచాయతీలో వైసీపీ నాయకులు దగడ రాజారెడ్డి, కైప రఘునాథరెడ్డి బలపరిచిన అభ్యర్థి షేక్ పెద్ద దస్తగిరి నిలిచారు. ఈయనకు మంచం గుర్తు కేటాయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి షేక్ పెద్దదస్తగిరి మాట్లాడుతూ జీనపల్లె గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చిత్త శుద్ధితో కృషి చేస్తానని పేర్కొన్నారు. మంగళవారం నాడు గ్రామంలోని ప్రతి ఇంటికి ప్రచారం నిర్వహిస్తూ తనకు కేటాయించిన మంచం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే జీనపల్లె గ్రామపంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరిని కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మునవర్ గెలుపుకు కూటమి బీసీ నాయకుల ముమ్మర ప్రచారం

డా.జాకీర్ హుస్సేన్ సేవలను గుర్తుచేసుకుంటూ ఓట్లు అభ్యర్థించిన నేతలు

వెలుగోడు, నవంబర్ 24 (నంది పత్రిక):వెలుగోడు మేజర్ గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి డాక్టర్ జాకీర్ హుస్సేన్ సతీమణి బన్నూరు మునవర్తోనే సాధ్యమని కూటమి బీసీ నాయకులు వీరభద్రుడు, తెలుగు రమణ తదితరులు పేర్కొన్నారు. మంగళవారం సర్పంచ్ అభ్యర్థి బన్నూరు మునవర్తో కలిసి వారు స్థానిక సీపీ నగర్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ.. కూటమిలోని బీసీ వర్గాలన్నీ ఐకమత్యంతో పనిచేసి మునవర్ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇంట్లో ఎంతమంది విద్యార్థులున్నా అందరికీ 'తల్లికి వందనం' వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను దృష్టిలో ఉంచుకుని కూటమి బలపరిచిన అభ్యర్థులకు బీసీ సోదర, సోదరీమణులు అండగా నిలవాలని కోరారు.డాక్టర్ జాకీర్ హుస్సేన్ గత 30 ఏళ్లుగా వైద్య వృత్తిలో ఉంటూ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటూ అందరికీ సుపరిచితులయ్యారని నాయకులు గుర్తు చేశారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన కుటుంబం కావడంతో, బన్నూరు మునవర్ను గెలిపించుకుంటే పంచాయతీ మరింత అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నేతలు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.



నందవరంలో ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి మండల దీక్ష మాలధారణ

కార్తీక పౌర్ణమి సందర్భంగా దీక్షలు స్వీకరించిన 250 మంది భక్తులు

జనవరి 4వ తేదీ వరకు కొనసాగనున్న మండల దీక్షలు



బనగానపల్లె, నవంబర్ 24 నందిపత్రిక బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో కొలువుదీరిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మంగళవారం అమ్మవారి మండల దీక్ష మాలధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నవంబర్ 24 నుంచి జనవరి 4వ తేదీ వరకు భక్తులు అమ్మవారి మండల దీక్షను స్వీకరించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఉదయం అమ్మవారికి నిత్య పూజా కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో భక్తులతో ప్రత్యేక పూజలు చేయించి, శాస్త్రోక్తంగా మాలధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందవరం గ్రామానికి చెందిన వారితో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన సుమారు 250 మంది భక్తులు అమ్మవారి మండల దీక్షను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణాధికారి నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జునరెడ్డి, డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

బీరవోలులో కత్తెర గుర్తుపై అంగ మరియమ్మ ముమ్మర ప్రచారం



రుద్రవరం ప్రతినిధి నవంబర్ 24 (నంది పత్రిక): బీరవోలు గ్రామంలో వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థి అంగ మరియమ్మ తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గ్రామంలోని పలు వీధుల్లో ఆమె ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి, తన ఎన్నికల గుర్తు అయిన 'కత్తెర' గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని ప్రజలతో మమేకమై, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, అందరికీ అందుబాటులో ఉండి సేవలందిస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాజు, ఎలీషా, శేఖర్ రెడ్డి, చంద్రశేఖర్, కృష్ణమూర్తిలతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు.

రాజాసాహెబ్ పేటలో సనమాల రాజుకు వైఎస్సార్‌సీపీ శ్రేణుల మద్దతు

వంకాయ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి



పోరుమామిళ్ల, నవంబర్ 24(నంది పత్రిక): వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రాజాసాహెబ్ పేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ బలపరిచిన సనమాల రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ ప్రజలను కలిసి మద్దతు కోరారు.ఈ సందర్భంగా సనమాల రాజు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే తాగునీటి సమస్య పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, సీసీ రోడ్ల నిర్మాణం, వీధిలైట్ల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడం, యువతకు క్రీడా సదుపాయాలు కల్పించడం, మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కావున గ్రామ ప్రజలు తనకు ఒక అవకాశం కల్పించి వంకాయ గుర్తుపై ఓటు వేసి సర్పంచ్‌గా గెలిపించాలని సనమాల రాజు విజ్ఞప్తి చేశారు.

వెలుగోడు మండలంలో మూడు పంచాయతీలు ఏకగ్రీవం.. ఐదు గ్రామాలకు ఎన్నికలు

వెలుగోడు, నవంబర్ 24 (నంది పత్రిక): వెలుగోడు మండలంలోని మొత్తం 8 గ్రామ పంచాయతీలకు గాను నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన అనంతరం మూడు గ్రామాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన ఐదు గ్రామాలలో ఎన్నికలు జరగనున్నాయని రిటర్నింగ్ అధికారి, ఎంపీడీవో గంధం మురారి వెల్లడించారు. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి సర్పంచ్ పదవులకు 28 మంది, వార్డు సభ్యుల పదవులకు 45 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఆయన తెలిపారు.

ఏకగ్రీవమైన సర్పంచ్‌లు:

మండలంలోని రేగడగూడూరు గ్రామ సర్పంచ్‌గా వెంగళ పద్మావతమ్మ, వెల్పనూరు గ్రామ సర్పంచ్‌గా ముసాని మహేశ్వర రెడ్డి, బోయరేవుల గ్రామ సర్పంచ్‌గా గోరుకంటి లక్ష్మీ తులసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఐదు గ్రామాలలో పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు:

వెలుగోడు మేజర్ పంచాయతీ: సర్పంచ్ పదవికి 5 గురు, వార్డు సభ్యులకు 49 మంది.

అబ్దుల్లాపురం: సర్పంచ్ పదవికి 5 గురు, వార్డు సభ్యులకు 20 మంది.

మాధవరం: సర్పంచ్ పదవికి నలుగురు, వార్డు సభ్యులకు 14 మంది.

గుంతకందాల: సర్పంచ్ పదవికి ముగ్గురు, వార్డు సభ్యులకు 21 మంది.

మోత్కూరు: సర్పంచ్ పదవికి ఇద్దరు, వార్డు సభ్యులకు 20 మంది.

ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచ్ మరియు వార్డు సభ్యుల అభ్యర్థులందరికీ ఎన్నికల గుర్తులను కేటాయించినట్లు అధికారులు పేర్కొన్నారు.



కొలను భారతీ దేవి క్షేత్రంలో కార్తీక శోభ





కొత్తపల్లి – నంది పత్రిక : మండలంలోని శివపురం గ్రామ శివారులో నల్లమల అడవి ప్రాంతంలో వెలసిన కొలను భారతీదేవి క్షేత్రంలో కార్తీక శోభ నెలకొంది. కార్తీక మాసం మూడవ మంగళవారం , కార్తీక పౌర్ణమి కావడంతో అధిక సంఖ్యలో భక్తులు సరస్వతీ దేవి అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చారు. భక్తులతో సప్త శివాలయాల ప్రాంగణం కార్తీక శోభను సంతరించుకుంది. సాయంకాలం సమయంలో భక్తులు కార్తీక దీపాలను వెలిగించి భక్తిని చాటుకున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో వెలసిన పార్వతీ సమేత తాండవ మల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు మల్లేశ్వర స్వామిని ప్రత్యేక పూలమాలలతో అలంకరించి కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతి వంటి విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చారు.

ప్రచారంలోనూ ఆగని వైద్యసేవ.. అభినందనలు అందుకుంటున్న డా. జాకీర్ హుస్సేన్



వెలుగోడు, నవంబర్ 24, నంది పత్రిక: సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల ప్రచారంలో క్షణం తీరిక లేకుండా గడుపుతున్నప్పటికీ, తన వద్దకు వచ్చిన రోగికి వైద్యసేవ అందించడంలో ఏమాత్రం వెనుకడుగు వేయకుండా డాక్టర్ జాకీర్ హుస్సేన్ తన వృత్తిపట్ల ఉన్న నిబద్ధతను చాటుకున్నారు. ప్రచారంలో ఉన్న సమయంలోనూ మానవత్వంతో స్పందించి వైద్యసేవ అందించడంతో స్థానిక ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. మంగళవారం వెలుగోడు పట్టణంలోని సీపీ నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ జాకీర్ హుస్సేన్ వద్దకు ఓ మహిళ వచ్చి తన మనవడికి జ్వరం వచ్చిందని, వైద్యం చేయాలని కోరింది. దీంతో వెంటనే స్పందించిన ఆయన అక్కడికక్కడే బాలుడి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైన మందుల చీటీ రాసి, మందులు తెప్పించి వాటిని ఎలా వాడాలో ఆ మహిళకు వివరంగా తెలియజేశారు.ఎన్నికల ప్రచారంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, వైద్యసేవ కోసం వచ్చిన వారిని నిరాశపరచకుండా స్పందించడం ఆయన సేవాభావానికి నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు. ప్రజాసేవతో పాటు వైద్యవృత్తికి కూడా సముచిత ప్రాధాన్యత ఇస్తున్న డాక్టర్ జాకీర్ హుస్సేన్‌ను చూసి పలువురు "హ్యాట్సాఫ్ టు డాక్టర్ జాకీర్ హుస్సేన్" అంటూ అభినందనలు తెలిపారు.

పోరుమామిళ్ల అభివృద్ధే లక్ష్యం.. షేక్ సునీహాకు మద్దతుగా నల్లేరు విశ్వనాథ్ రెడ్డి భారీ ప్రచారం

అభివృద్ధి కార్యక్రమాలపై హామీ.. కప్పుసాసర్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి



పోరుమామిళ్ల నవంబర్ 24(నంది పత్రిక) వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి షేక్ సునీహాకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీ ప్రచారం నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావడంతో పట్టణంలో సందడి నెలకొంది.ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ.. పోరుమామిళ్ల ప్రజలు ఒక్క అవకాశం కల్పిస్తే పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా తాగునీటి సమస్య పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, సీసీ రోడ్ల నిర్మాణం, వీధిలైట్ల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, దోమల నివారణ చర్యలు, పచ్చదనం పెంపొందించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మహిళలు, వృద్ధులు, యువత అవసరాలను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పట్టణంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ నెల 26న బ్యాలెట్ పేపర్‌లో 6వ నంబర్‌లో ఉన్న కప్పుసాసర్ గుర్తుపై ఓటు వేసి షేక్ సునీహాను సర్పంచ్‌గా గెలిపించాలని ఓటర్లను కోరారు.

వెంకటాపురం గ్రామ సర్పంచ్ గా ముల్లంగి శివారెడ్డి ఏకగ్రీవం.



నంది పత్రిక ఆత్మకూరు. నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గ ముల్లంగి శివారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోబడినాడు అదేవిధంగా వెంకటాపురం గ్రామం10 వార్డులకు గాను 10 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు ఎన్డీఏ ప్రభుత్వం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధికి వెంకటాపురం గ్రామ ప్రజలు పట్టం కట్టినారు అదేవిధంగా కూటమి ప్రభుత్వంలో సిద్దాపురం చెరువు పనులు వెంకటాపురం గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు వేగవంతంగా అభివృద్ధి పథకంలో చాలా ముందుకు పోవడానికి ఏకగ్రీవాలు అని ప్రజలు తెలియజేసినారు సర్పంచ్ 10 వార్డులకు గాను10 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికకు ఎన్ డి ఏ ప్రభుత్వము అభివృద్ధిని చూసి వెంకటాపురం గ్రామంలో ఇంకా అభివృద్ధి చేసుకోవాలని వెంకటాపురం గ్రామంలోని నాయకులు కార్యకర్తలు ప్రజలు అందరూ ముల్లంగి శివారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

యాగంటిలో కార్తీక పౌర్ణమి వేడుకలు.. భక్తులకు అన్నదాన సేవ

అఖండ జ్యోతి దర్శనానికి పోటెత్తిన భక్తులు

బసవన్న గోశాల ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

250 గోవులతో నిరంతర గోసేవ: బుర్ర వెంకటేశ్వర్లు



బనగానపల్లె, నవంబర్ 24, నందిపత్రిక ఎర్రమల కొండల్లో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగళవారం లక్ష దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాగంటి క్షేత్రంలో భక్తుల సందడి నెలకొంది. ఆలయానికి సమీపంలోని బసవన్న గోశాల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని యాగంటి దేవస్థానం పైభాగంలో అఖండ జ్యోతిని వెలిగించారు. ఈ అఖండ జ్యోతిని దర్శించుకునేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో యాగంటి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది.ఈ సందర్భంగా బసవన్న గోశాల అధినేత బుర్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బుర్ర వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు సైతం స్వయంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనాలు వడ్డించారు. చుట్టుపక్కల గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అన్నదానంలో పాల్గొని భోజనాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, ఈశ్వర్ నాయక్, వై. మనోహర్ రెడ్డి, బండి పుల్లారెడ్డి, ప్రసాద్ రెడ్డి, పాతపాడు గడ్డం రామిరెడ్డి, గడ్డం వెంకటేశ్వరరెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, వర్ర చందు, వెంకటరాముడు, శివారెడ్డి, కృష్ణగిరి నాగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోశాల అధినేత బుర్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మండలంలోని తన స్వగ్రామమైన పండ్లాపురంలో గత కొన్ని సంవత్సరాలుగా 100కు పైగా గోవులను పెంచుతూ సంరక్షిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా 2020వ సంవత్సరం నుంచి యాగంటి సమీపంలో బసవన్న గోశాలను ఏర్పాటు చేసి, గోవుల సంరక్షణకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తూ గోసేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు వివరించారు.ప్రస్తుతం బసవన్న గోశాలలో సుమారు 250 గోవులు ఉన్నాయని, గోవుల సంరక్షణే తన ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామివారి అనుగ్రహంతో పాటు నందవరం గ్రామంలో కొలువుదీరిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో గోసేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. బసవన్న గోశాలలోని గోవుల పాలను భక్తులు యాగంటి స్వామివారి అభిషేకాల కోసం తీసుకెళ్తున్నారని చెప్పారు. అంతేకాకుండా తల్లిపాలు అందుబాటులో లేని చిన్నారులకు గోవుపాలు అందించాలనే ఉద్దేశంతో పలువురు గోశాలకు వచ్చి పాలను తీసుకెళ్తున్నారని తెలిపారు. గోవుపాలు అవసరమైన వారు బసవన్న గోశాలను సంప్రదించి పొందవచ్చని సూచించారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా యాగంటి క్షేత్రానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని బుర్ర వెంకటేశ్వర్లు సంతోషం వ్యక్తం చేశారు.

శ్రీ వల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరము మెగా రక్తదాన శిబిరం

-56 మంది రక్తదాతలచే రక్తం సేకరణ..

-400 మందికి ఉచిత వైద్య సేవలు..



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 24 . (నంది పత్రిక):ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్ గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాణ్యం మండలం కొత్తూరు శ్రీ వల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి క్షేత్రం నందు భారీ స్థాయిలో ఏర్పాటుచేసిన సామూహిక ఒడిబియ్యం కార్యక్రమం ను పురస్కరించుకొని ప్రధాన అర్చకులు పంపమల్ల సత్యనారాయణ స్వామి సురేష్ స్వామి సహకారంతో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరము మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు.ఈ కార్యక్రమంలో 56 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగిందని అలాగే రెడ్ క్రాస్ మీ ఇంటికి మీ డాక్టర్ ప్రాజెక్టు వైద్య బృందం సహకారంతో దాదాపు 400 మంది భక్తులకు ప్రాథమిక వైద్య సేవలు బీపీ షుగర్ పరీక్షలు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం రెడ్ క్రాస్ స్వచ్ఛంద సభ్యులు వనం మహేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా నంద్యాల మీ ఇంటికి మీ డాక్టర్ ప్రాజెక్టు వైద్యులు డాక్టర్ కమల్ తమ బృందం చే వైద్య సేవలు అందించారు, నంద్యాల రెడ్ క్రాస్ డిఎఫ్ఓ అబ్దుల్లా రెండు శిబిరాలను పర్యవేక్షించగా, కర్నూల్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు నంద్యాల టెక్నీషియన్లు 56 మంది దాతలచే రక్తం సేకరించారు.ఈ సందర్భంగా కార్తీకమాసం ప్రారంభమైనప్పటి నుంచి ఉమ్మడి కర్నూలు జిల్లా రెడ్ క్రాస్ స్వచ్ఛంద సభ్యులు వనం మహేంద్ర ఎంతో సహకరిస్తున్నారని వారికి నంద్యాల కర్నూలు రెడ్ క్రాస్ సిబ్బంది వైద్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.



వేంకటేశ్వర స్వామి ఆలయం లో రథ యాత్ర

కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం భక్తజనుల గోవింద నామస్మరణలు, మంగళవాయిద్యాల నడుమ గోపాల్ పూర్ లో శ్రీ వేంకటేశ్వర స్వామి రథయాత్ర భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించిన అనంతరం రథంపై కొలువుదీర్చి ఊరేగింపు చేపట్టారు.రథయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోవిందా.. గోవిందా.. అంటూ నామస్మరణ చేశారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.

వైద్య విద్య వ్యాపారమా?.. భవిష్యత్తు వైద్యుల నైపుణ్యం, ప్రజల ప్రాణాలు ఎవరి బాధ్యత?

ప్రైవేట్ వైద్య కళాశాలల్లో అక్రమాలు, ప్రమాణాల ఉల్లంఘనపై సమగ్ర విచారణ జరపాలి!

ఎన్ ఎం సి తనిఖీలు వాస్తవాలను వెలికితీస్తున్నాయా?..

యాజమాన్యాలకు అనుకూలంగా మారుతున్నాయా?

లక్షల ఫీజులు వసూలు చేస్తూ నాణ్యమైన వైద్య శిక్షణ ఇవ్వకపోతే విద్యార్థుల భవిష్యత్తును దోచుకోవడమే!

ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేసి, ఖాళీ అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి!

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

కర్నూల్ సిటీ నందిపత్రిక వైద్య విద్య అనేది లాభాలు సంపాదించే వ్యాపారం కాదు. అది ప్రజల ప్రాణాలు, భవిష్యత్తు వైద్యుల నైపుణ్యం, సమాజ ఆరోగ్య భద్రతతో ముడిపడిన అత్యంత కీలకమైన రంగం. కానీ నేడు వైద్య విద్యను సేవా రంగంగా కాకుండా భారీ లాభాలు ఆర్జించే వ్యాపారంగా మార్చుకుంటున్న ప్రైవేట్ వైద్య కళాశాలలపై అనేక తీవ్రమైన ఆరోపణలు, ఫిర్యాదులు వెలువడుతున్నాయి. కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టి కళాశాలలు నిర్వహిస్తున్న యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు, రోగుల వైద్యం, విద్యార్థుల క్లినికల్ శిక్షణ కంటే ఫీజుల వసూళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నాయనే ఆందోళనలు పెరుగుతున్నాయి.కాగితాలపై అధ్యాపకులు.. ఆసుపత్రుల్లో వాస్తవ రోగుల సంఖ్యకు మించి చూపించడం.. తనిఖీల సమయంలో తాత్కాలికంగా రోగులను సమీకరించి ఆసుపత్రులు నిండుగా ఉన్నట్లు ప్రదర్శించడం.. విద్యార్థులకు తగిన క్లినికల్ శిక్షణ లేకపోవడం.. లక్షల రూపాయల ఫీజుల వసూళ్లు.. ఇంటర్న్, పీజీ వైద్య విద్యార్థులకు చెల్లించాల్సిన స్టైపెండ్‌లలో అక్రమాలు వంటి ఆరోపణలు వైద్య విద్యా వ్యవస్థ విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తున్నాయి.ఈ ఆరోపణలన్నింటిపై రాష్ట్ర ప్రభుత్వం, నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ ఎం సి) సమాధానం చెప్పాలి. వైద్య విద్యలో ప్రమాణాల ఉల్లంఘన జరుగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నప్పుడు వాటిని సాధారణ సమస్యలుగా తీసుకుని పక్కన పెట్టడం కాదు, స్వతంత్రంగా, సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలి.

కాగితాలపై అధ్యాపకులు.. వాస్తవంగా బోధన ఎక్కడ?

నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనల ప్రకారం వైద్య కళాశాలల్లో అర్హత కలిగిన అధ్యాపకులు, బోధనా ఆసుపత్రులు, పడకలు, ఓపీ, ఐపీ విభాగాలు, ప్రయోగశాలలు, ఆపరేషన్ థియేటర్లు, వైద్య పరికరాలు, క్లినికల్ విభాగాలు ఉండాలి. విద్యార్థులకు నిరంతర ప్రత్యక్ష వైద్య శిక్షణ అందాలి.కానీ ప్రైవేట్ వైద్య కళాశాలల్లో అవసరమైన అధ్యాపకులు వాస్తవంగా ఉన్నారా? పనిచేయని వారి పేర్లతో హాజరు సమోదు చేస్తున్నారా? ఒకే అధ్యాపకుడిని వివిధ అవసరాలకు చూపిస్తున్నారా? ఇతర కళాశాలలకు చెందిన అధ్యాపకులను కూడా తమ కళాశాలలో ఉన్నట్లు చూపిస్తున్నారా? తనిఖీల సమయంలో మాత్రమే సిబ్బందిని తాత్కాలికంగా సమీకరిస్తున్నారా? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాలి. వైద్య కళాశాలలకు గుర్తింపు, సీట్ల పెంపు, అనుమతుల కోసం సమర్పించే పత్రాల్లో చూపిస్తున్న అధ్యాపకులు, సిబ్బంది, ఆసుపత్రి సదుపాయాలు క్షేత్రస్థాయిలో నిజంగా ఉన్నాయా లేదా అన్నది నిరంతరం పరిశీలించాలి. కేవలం పత్రాలు చూసి అనుమతులు కొనసాగించడం కాకుండా, వాస్తవ పరిస్థితులను నిర్ధారించే తనిఖీలు జరగాలి.

తనిఖీల సమయంలో రోగులను సమీకరిస్తున్నారా?.. ఎన్ ఎం సి తనిఖీల విశ్వసనీయత ఏమిటి?

వైద్య విద్యలో ఆసుపత్రికి వచ్చే వాస్తవ రోగుల సంఖ్య అత్యంత కీలకం. ఓపీ, ఐపీ విభాగాల్లో తగినంత మంది రోగులు ఉన్నప్పుడే విద్యార్థులు వివిధ వ్యాధులను ప్రత్యక్షంగా పరిశీలించి, రోగ నిర్ధారణ, చికిత్స, వైద్య విధానాలను నేర్చుకోగలరు. రోగులే లేని ఆసుపత్రుల్లో వైద్య విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ ఎలా సాధ్యం? రోగులు తగినంతగా లేని కొన్ని ప్రైవేట్ కళాశాలల్లో తనిఖీల సమయంలో మాత్రమే తాత్కాలికంగా రోగులను సమీకరించి, కూలీ లేదా ఇతర ప్రలోభాలతో ఆసుపత్రికి తీసుకొచ్చి, వాస్తవానికి లేని రోగుల సంఖ్యను ఉన్నట్లు చూపిస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా పరిశీలించాల్సిన అంశాలు. తనిఖీ రోజున ఆసుపత్రిని నిండుగా చూపించడం కాదు.. ప్రతి రోజూ వాస్తవంగా రోగులకు వైద్యం అందిస్తూ, విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నదా లేదా అన్నదే ప్రమాణం కావాలి. ఓపీ, ఐపీ రిజిస్టర్లు, ల్యాబ్ పరీక్షలు, ఫార్మసీ వినియోగం, డిశ్చార్జ్ వివరాలు, చికిత్సా రికార్డులను తనిఖీలకు ముందు, తర్వాత కూడా క్రాస్ వెరిఫికేషన్ చేయాలి.ఎన్ ఎం సి తనిఖీలు నిజాలను వెలికితీస్తున్నాయా? తనిఖీలు ఆకస్మికంగా, పారదర్శకంగా జరుగుతున్నాయా? తనిఖీ నివేదికలు, లోపాలు, వాటిపై తీసుకున్న చర్యలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా? తనిఖీలను ప్రభావితం చేయడం, యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవస్థను మేనేజ్ చేయడం వంటి ఆరోపణలు ఉంటే వాటిపై స్వతంత్ర విచారణ జరపాలి. ఆధారాలు లేకుండా వ్యక్తులపై నేరారోపణలు చేయడం సరికాదు. అయితే పదేపదే ఉల్లంఘనలు బయటపడుతున్నా చర్యలు తీసుకోకపోవడం, అనుమతులు కొనసాగించడం, విద్యార్థుల ఫిర్యాదులను పరిష్కరించకపోవడం వంటి అంశాలకు నియంత్రణ సంస్థలు బాధ్యత వహించాలి.

లక్షల ఫీజులు వసూలు చేస్తూ.. విద్యార్థులకు నాణ్యమైన వైద్య శిక్షణ అందిస్తున్నారా?

ప్రైవేట్ వైద్య కళాశాలల్లో మేనేజ్‌మెంట్, ఎన్ ఆర్ ఐ కోటాల పేరుతో లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు. ఒక ఎం బి బి యస్ విద్యార్థి వైద్యుడిగా తయారయ్యే క్రమంలో కుటుంబాలు అప్పులు చేయడం, ఆస్తులు అమ్ముకోవడం, తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కోవడం జరుగుతోంది.ఇంత భారీ ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలు విద్యార్థులకు అర్హులైన అధ్యాపకులు, తగిన ఆసుపత్రి సదుపాయాలు, ప్రత్యక్ష రోగుల వద్ద శిక్షణ, ఆధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, హాస్టళ్లు, పరిశోధనా అవకాశాలు కల్పిస్తున్నాయా?ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు మించి హాస్టల్, ల్యాబ్, క్లినికల్, ఇతర ఛార్జీల పేరుతో అదనపు వసూళ్లు చేస్తున్నారా? క్యాపిటేషన్ ఫీజులు లేదా ఇతర పేర్లతో విద్యార్థులపై భారాలు మోపుతున్నారా? ఫీజులపై ప్రశ్నించిన విద్యార్థులను బెదిరిస్తున్నారా, ఒత్తిళ్లకు గురిచేస్తున్నారా? అనే అంశాలపై ప్రభుత్వం విచారణ జరపాలి. విద్యార్థుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేస్తూ నాణ్యమైన వైద్య విద్య, ప్రత్యక్ష శిక్షణ, తగిన సదుపాయాలు కల్పించకపోతే అది కళాశాల నిర్వహణ కాదు.. విద్యార్థుల భవిష్యత్తును దోచుకోవడమే.ఇంటర్న్, పీజీ వైద్య విద్యార్థుల స్టైపెండ్‌లలో అక్రమాలపై ఆడిట్ జరపాలి! ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ఇంటర్న్, పీజీ వైద్య విద్యార్థులు రాత్రింబవళ్లు ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తూ, వార్డులు, అత్యవసర విభాగాలు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూలలో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. వారి శ్రమకు నిబంధనల ప్రకారం స్టైపెండ్ చెల్లించడం కళాశాలల బాధ్యత. కానీ స్టైపెండ్ చెల్లింపుల్లో ఆలస్యం, పూర్తిస్థాయిలో చెల్లించకపోవడం, ప్రకటించిన మొత్తాలకు వాస్తవ చెల్లింపులకు మధ్య వ్యత్యాసాలు, రికార్డుల్లో చెల్లించినట్లు చూపించి విద్యార్థులకు అందకపోవడం వంటి ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారాలపై కళాశాలల వారీగా ప్రత్యేక ఆడిట్ జరపాలి. ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలపై స్టైపెండ్ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ఎన్ ఎం సి రూ.కోటి జరిమానా విధించినట్లు వెలువడిన సమాచారం స్టైపెండ్ వ్యవస్థపై పర్యవేక్షణ ఎంత అవసరమో తెలియజేస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో నెలవారీ ఆడిట్ నిర్వహించి విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో వాస్తవంగా జమ అయిన మొత్తాలను నిర్ధారించాలి. ఎంత చెల్లించాలి? ఎంత చెల్లించారు? ఎంత బకాయి ఉంది? అన్న వివరాలను కళాశాలల వారీగా బహిరంగపరచాలి.

ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయాలి.. అధ్యాపక ఖాళీలను భర్తీ చేయాలి!

ప్రైవేట్ వైద్య కళాశాలల అక్రమాలను ప్రశ్నించడం మాత్రమే కాదు, ప్రభుత్వ వైద్య విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కూడా అత్యంత అవసరం. వైద్య విద్య ప్రైవేట్ యాజమాన్యాల చేతుల్లోకి వెళ్లి సామాన్యులకు అందని భారంగా మారకుండా ప్రభుత్వ రంగంలో వైద్య కళాశాలలు, బోధనా ఆసుపత్రులు విస్తరించాలి. రాష్ట్రంలోని 17 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సుమారు 800 ప్రొఫెసర్ పోస్టులకు గాను దాదాపు 200 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. కొత్త వైద్య కళాశాలల్లో అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ట్యూటర్ల కొరత మరింత తీవ్రంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి. వైద్య అధ్యాపకులపై అధిక రోగుల చికిత్సా భారం, బోధనేతర పనులు మోపకుండా అదనపు వైద్య సిబ్బందిని నియమించాలి. విద్యార్థులకు బెడ్‌సైడ్ టీచింగ్, క్లినికల్ ప్రాక్టీస్, పరిశోధనలకు తగిన సమయం కల్పించాలి. కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు పూర్తిస్థాయి భవనాలు, బోధనా ఆసుపత్రులు, ఆధునిక ప్రయోగశాలలు, వైద్య పరికరాలు, డిజిటల్ లైబ్రరీలు, సురక్షిత హాస్టళ్లు, పౌష్టికాహారంతో కూడిన మెస్ సదుపాయాలు కల్పించాలి.ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేస్తే పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య విద్య భారం తగ్గుతుంది. ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్య సేవలు లభిస్తాయి. అదే ప్రజారోగ్య వ్యవస్థకు బలమైన పునాది.

సీపీఐ ప్రధాన డిమాండ్లు:

1. రాష్ట్రంలోని ప్రైవేట్ వైద్య కళాశాలల్లో అధ్యాపకుల వాస్తవ సంఖ్య, అర్హతలు, బయోమెట్రిక్ హాజరు, ఇతర కళాశాలలతో అనుబంధాలున్నాయా అనే అంశాలపై రాష్ట్రవ్యాప్త స్వతంత్ర తనిఖీలు నిర్వహించాలి.

2. ఎన్ ఎం సి ప్రమాణాలకు విరుద్ధంగా కాగితాలపై అధ్యాపకులు చూపించడం, తప్పుడు హాజరు, రోగుల సంఖ్యను వాస్తవానికి మించి చూపించడం, తనిఖీల సమయంలో తాత్కాలికంగా రోగులను సమీకరించడం వంటి ఆరోపణలపై ప్రత్యేక విచారణ జరపాలి.

3. ప్రైవేట్ వైద్య కళాశాలల ఓపి , ఐ పి రికార్డులు, ల్యాబ్ పరీక్షలు, ఫార్మసీ వినియోగం, డిశ్చార్జ్ వివరాలు, క్లినికల్ శిక్షణ రికార్డులను క్రాస్ వెరిఫికేషన్ చేయాలి. తనిఖీలను ఆకస్మికంగా, పారదర్శకంగా నిర్వహించాలి.

4. ఎన్ ఎం సి తనిఖీ విధానం, తనిఖీ బృందాల ఎంపిక, తనిఖీ నివేదికలు, కళాశాలలపై తీసుకున్న చర్యలు, సీట్ల పెంపు, అనుమతుల వివరాలను బహిరంగపరచాలి. తనిఖీల వ్యవస్థలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తే స్వతంత్ర విచారణ జరపాలి.

5. ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ప్రభుత్వ నిర్దేశిత ఫీజులకు మించి అదనపు వసూళ్లు, క్యాపిటేషన్ ఫీజులు, ఇతర పేర్లతో ఫీజుల దోపిడీపై విద్యార్థుల ఫిర్యాదులను విచారించి, నిర్ధారణ అయిన ఉల్లంఘనలకు కఠిన చర్యలు తీసుకోవాలి.

6. ఎం బి బి యస్ , ఇంటర్న్, పీజీ, సూపర్ స్పెషాలిటీ విద్యార్థులకు చెల్లించాల్సిన స్టైపెండ్‌లపై కళాశాలల వారీగా ఆడిట్ నిర్వహించాలి. చెల్లించాల్సిన మొత్తం, వాస్తవంగా చెల్లించిన మొత్తం, బకాయిలను వెల్లడించి, పెండింగ్ స్టైపెండ్‌లను తక్షణమే చెల్లించాలి.

7. రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్యూటర్ పోస్టులను మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా శాశ్వత నియామకాలతో తక్షణమే భర్తీ చేయాలి.

8. ప్రభుత్వ వైద్య కళాశాలలను విస్తరించి, కొత్త కళాశాలలకు పూర్తిస్థాయి భవనాలు, ఆసుపత్రులు, వైద్య పరికరాలు, ఆధునిక ల్యాబ్‌లు, డిజిటల్ లైబ్రరీలు, హాస్టళ్లు, పౌష్టికాహారంతో కూడిన మెస్ సదుపాయాలు కల్పించాలి.

9. ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో విద్యార్థుల ఫిర్యాదుల పరిష్కారానికి స్వతంత్ర వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ఫీజులు, స్టైపెండ్, బోధన, హాస్టల్, వేధింపులు, క్లినికల్ శిక్షణ సమస్యలపై నిర్దిష్ట కాలపరిమితిలో చర్యలు తీసుకోవాలి.

10. వైద్య విద్యా ప్రమాణాలు, అధ్యాపకుల నియామకాలు, ఆసుపత్రుల పనితీరు, ఫీజుల నియంత్రణ, స్టైపెండ్ చెల్లింపులు, విద్యార్థుల సంక్షేమంపై ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయి సమగ్ర నివేదిక విడుదల చేయాలి. వైద్య విద్యను ప్రైవేట్ యాజమాన్యాల లాభాల వేటకు వదిలేయడం ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడటమే. లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసే కళాశాలల్లో ప్రమాణాలు పాటిస్తున్నాయా లేదా అన్నది ప్రభుత్వం నిర్ధారించాలి. ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.భవిష్యత్తు వైద్యుల నైపుణ్యం, ప్రజల ప్రాణాలు, పేదలకు అందుబాటు వైద్యం ప్రభుత్వ బాధ్యత. ఈ బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పించుకోకూడదని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి డిమాండ్ చేస్తోంది.



12వ పీఆర్సీపై ఉద్యోగులు సమగ్ర ప్రతిపాదనలు సమర్పించాలి

పెండింగ్ డీఏల విడుదల, 12వ పీఆర్సీ ఏర్పాటును స్వాగతించిన ఏపీఎన్‌జీ జీవోల సంఘం



నంది పత్రిక ఆత్మకూరు రాష్ట్ర ప్రభుత్వం రెండు పెండింగ్ డీఏలను విడుదల చేయడంతో పాటు 12వ పీఆర్సీ ఏర్పాటు చేయాలని నిర్ణయించడంహర్షణీయమని ఏపీఎన్‌జీ జీవోల సంఘం ఆత్మకూరు తాలూకా అధ్యక్షుడు ఎస్. సాజిద్ బాషా అన్నారు.ఆత్మకూరులోని ఏపీఎన్‌జీ జీవోల హోమ్‌లో నిర్వహించిన తాలూకా కార్యవర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 12వ పీఆర్సీకి సంబంధించి ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పింఛనుదారులు తమ కేడర్‌కు సంబంధించిన వేతన సమస్యలు, ప్రత్యేక భత్యాలు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్, పింఛను తదితర అంశాలపై సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి డిసెంబర్ 31, 2026లోగా సమర్పించాలని పిలుపునిచ్చారు.అర్హులైన ఉద్యోగులకు పాత పింఛను విధానం అమలు, ఆర్జిత సెలవుల నగదీకరణ, అదనపు పింఛను ప్రయోజనాలు, ఆరోగ్య పథకం మెరుగుదల, మధ్యంతర భృతి (ఐఆర్) మంజూరు, పెండింగ్ ఆర్థిక బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.12వ పీఆర్సీ ప్రక్రియ వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్న రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి సమావేశం ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ సమావేశంలో తాలూకా కార్యదర్శి ఎం. రఘునాథ్ రావు, కోశాధికారి ఎం. హేమ సుందర్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ జి. మల్లికార్జున, ఉపాధ్యక్షులు ఎన్. ఫకృద్దీన్, రహంతుల్లా, సంయుక్త కార్యదర్శులు సుబ్బలక్ష్మి, ప్రవీణ్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికను బహిస్కరించిన బనగానపల్లె పంచాయతీ వార్డు సభ్యులు

బనగానపల్లె నవంబర్ 24 నందిపత్రిక బనగానపల్లె పట్టణ పంచాయితీ ఎన్నికను మేము బలపరిచిన వార్డు సభ్యులు బహిస్కరించినట్లు బనగానపల్లె వైసీపీ మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి ప్రకటించారు . మంగళవారం బనగానపల్లె లోని వైసీపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేము బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అబ్దుల్ ఫైజ్ వేసిన నామినేషన్ ను ఎటువంటి కారణం చూపకుండ ఆర్వో లు తిరస్కరించిన నేపథ్యంలో మేము బలపరచిన 9 మంది వార్డు సభ్యులు కూడా పోటినుండి తప్పుకొని ఎన్నికను బహిస్కరించినట్లు పేర్కొన్నారు . సర్పంచ్ అభ్యర్థి గా వైఎస్సార్సీపీ బలపరిచిన అభ్యర్థి అబ్దుల్ ఫైజ్ నామినేషన్ తిరస్కరణకు పాల్పడ్డ అధికారులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.



బేతంచర్ల మండలంలో నామినేషన్ల పరిశీలన పూర్తి.

-147 సర్పంచ్, 475 వార్డు సభ్యుల నామినేషన్లు చెల్లుబాటు.

బేతంచెర్లనవంబర్24(నందిపత్రిక). బేతంచర్ల మండల పరిధిలోని 19 గ్రామపంచాయతీలకు సంబంధించి గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ప్రక్రియను రిటర్నింగ్ అధికారులు ఈరోజు పూర్తి చేశారు.నామినేషన్ల పరిశీలన అనంతరం మండలంలోని 19 గ్రామపంచాయతీలకు సంబంధించి 147 మంది సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు, 475 మంది వార్డు సభ్యుల నామినేషన్లు చెల్లుబాటు అయినట్లు రిటర్నింగ్ అధికారులు నిర్ధారించారు.మండలంలో మొత్తం 19 గ్రామపంచాయతీలకు 19 సర్పంచ్ స్థానాలు, 194 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుండగా, నామినేషన్ల పరిశీలన అనంతరం చెల్లుబాటు అయిన అభ్యర్థుల వివరాలను అధికారులు నిర్ధారించారు. దీంతో గ్రామపంచాయతీ ఎన్నికల తదుపరి ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.అలాగే, ఎన్నికల నిబంధనల ప్రకారం 27-11-2026 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపు సర్పంచ్ మరియు వార్డు సభ్యుల అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చని ఎన్నికల అధికారులు తెలియజేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను అధికారులు ప్రకటించడం జరుగుతుందని తెలియడమైనది.



చెన్నూరు గ్రామ అభివృద్ధికి అవకాశం కల్పించండి

మంచం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి కుమ్మరి గుర్రమ్మ విజ్ఞప్తి

సిరివెళ్ల: (నంది పత్రిక)సంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం సిరివెళ్ల మండలం చెన్నూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కుమ్మరి గుర్రమ్మ మంచం గుర్తుపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనతో పాటు పోటీలో ఉన్న వార్డు సభ్యుల అభ్యర్థులు కూడా ప్రచారంలో పాల్గొని ఓటర్లను కలిసి మద్దతు కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి కుమ్మరి గుర్రమ్మ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటును మంచం గుర్తుపై వేసి తనను గెలిపించాలని కోరారు. అలాగే తనతో పాటు పోటీ చేస్తున్న వార్డు సభ్యుల అభ్యర్థులకు కూడా వారి గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు సిమెంట్ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసి చెన్నూరు, ఇసుక పల్లె గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి తనకు ఒక అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు నాగభూషణం రెడ్డి, భూపాల్ రెడ్డి, వీరభద్రుడు, నిమ్మకాయల శ్రీనివాసరెడ్డి, ఆంజనేయులు,రమణ తదితర వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



హాకీ కర్నూలు అడ్హాక్ కమిటీ, రైజింగ్ స్టార్స్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన నిఖిల్ సాయి మెమోరియల్ హాకీ టోర్నమెంట్



కర్నూలు సిటీ నందిపత్రిక హాకీ కర్నూలు అడ్హాక్ కమిటీ మరియు రైజింగ్ స్టార్స్ హాకీ క్లబ్ (రిజిస్టర్డ్), కర్నూలు ఆధ్వర్యంలో నిర్వహించిన నిఖిల్ సాయి మెమోరియల్ స్కూల్ లెవెల్ 11-ఏ -సైడ్ హాకీ టోర్నమెంట్ ఎస్ టీ బి సి కళాశాల గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిలు గా కళాశాల ప్రిన్సిపాల్ సునీతా రోజ్,క్లబ్ చైర్మన్ మదాసికురువ సుంకన్న,అర్విపిస్ రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవి కుమార్ పాల్గొన్నారు,ఈ టోర్నమెంట్‌లో బాలికల విభాగంలో ఈసీఎం గర్ల్స్ హైస్కూల్ విజేతగా నిలిచింది.

బాలుర విభాగంలో విజేతలు:

ప్రథమ స్థానం జడ్పీహెచ్ యస్ మీదివేముల జట్టు హైస్కూల్

ద్వితీయ స్థానం విద్యానగర్ మౌంటేశ్వరి జట్టు

జి తృతీయ స్థానం జడ్పీ హెచ్ యస్ మునగాలపాడు హైస్కూల్ జట్టు సాధించాయి

టోర్నమెంట్ ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ నిఖిల్ సాయి తండ్రి నరసింహ రాజు మాట్లాడుతూ, తన కుమారుడి జ్ఞాపకార్థం హాకీ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ టోర్నమెంట్ ద్వారా ఎంతోమంది యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం లభించిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మరిన్ని హాకీ టోర్నమెంట్లు నిర్వహిస్తామని తెలిపారు.హాకీ కర్నూలు అడ్హాక్ కమిటీ మరియు రైజింగ్ స్టార్స్ హాకీ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలో హాకీ క్రీడ అభివృద్ధికి, పాఠశాల స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన నిఖిల్ సాయి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైజింగ్ స్టార్స్ హాకీ క్లబ్ ఫౌండర్ అరుణ్ రవికుమార్, అధ్యక్షుడు మదాసి కురువ భరత్ కుమార్, కార్యదర్శి కె. రాము, కోశాధికారి బి. మురళి, నెక్స్ట్ జెన్ హాకీ క్లబ్ కార్యదర్శి నవ్య రాజేశ్వరి, అనిత, అల్ఫిష తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధే లక్ష్యం.. కూటమి ఐక్యతే బలం..

పంచాయతీ ఎన్నికల్లోనూ కలిసికట్టుగా ముందుకు సాగుతాం

త్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వంతో గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి
అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు
బీసీలకు 40 శాతానికి పైగా పార్టీ పరంగా ప్రాతినిధ్యం కల్పించి
సామాజిక న్యాయానికి కూటమి ప్రభుత్వం కట్టుబాటు
టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు జిల్లా ఆదోనిలోని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలి క్యాంప్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ.. కార్పొరేషన్, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు ఏ విధంగా కలిసికట్టుగా పనిచేశాయో, అదే స్ఫూర్తితో రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూడా కూటమి పార్టీలన్నీ సమన్వయంతో ముందుకు సాగుతాయని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించడం పట్ల ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కర్నూలు కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, ఆదోని మున్సిపల్ చైర్మన్, ఇతర స్థానిక సంస్థల పదవుల్లో కూటమి భాగస్వామ్య పార్టీలకు సముచిత అవకాశం కల్పించడం కూటమి ఐక్యతకు, పరస్పర గౌరవానికి నిదర్శనమన్నారు.కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేసే త్రిపుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందిస్తూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.కూటమి రెండున్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. ముఖ్యంగా బీసీలకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వైసీపీ పాలనలో బీసీల రాజకీయ రిజర్వేషన్లు తగ్గడం వల్ల సుమారు 16,800 మంది బీసీ ప్రజాప్రతినిధులు రాజకీయ అవకాశాలు కోల్పోయారని పేర్కొన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నించగా, న్యాయపరమైన అడ్డంకులు ఎదురయ్యాయని తెలిపారు. అయినప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి పార్టీ పరంగా 40 శాతానికి పైగా ప్రాతినిధ్యం కల్పిస్తూ సామాజిక న్యాయానికి కూటమి ప్రభుత్వం కృషి చేసిందన్నారు.రాష్ట్రంలో ఇటీవల ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురైనప్పటికీ, ప్రభుత్వం సమర్థవంతమైన సాగునీటి నిర్వహణ, ముందస్తు చర్యలతో పరిస్థితులను నియంత్రించేందుకు కృషి చేసిందని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బెదిరింపులు, దాడులు, అక్రమాలతో ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించారని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రశాంతమైన, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో గ్రామాల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, సాగునీరు వంటి సదుపాయాలను మెరుగుపరిచి గ్రామాలను ప్రగతి బాటలో నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన పాలన, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తారని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి ఐక్యతను కొనసాగిస్తూ రాష్ట్రాభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నవీన్, రామాంజి, దేవేంద్రతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా అలంపూర్ లో ఎంపీ ప్రత్యేక పూజలు



కర్నూల్ సిటీ నంది పత్రిక కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కుటుంబ సమేతంగా జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరులోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు...దర్శనార్థం ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్నారు...దర్శనం అనంతరం ఎంపీ తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.

శ్రీ శ్రీ రణమండల ఆంజనేయస్వామి ఆలయంలో వైభవంగా కార్తీక పౌర్ణమి దీపోత్సవం.

భక్తుల జయజయధ్వానాలతో మారుమోగిన కొండ ప్రాంతం.
జై శ్రీరామ్, జై హనుమాన్ నామస్మరణతో భక్తి పారవశ్యం.



ఆదోని నంది పత్రిక ప్రతినిధి ఆదోని పట్టణంలోని శ్రీ శ్రీ రణమండల ఆంజనేయస్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల ఆధ్వర్యంలో వైభవంగా దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున స్వామివారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పుష్పాలంకరణ, మహా మంగళహారతి వంటి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంతో పాటు కొండపైకి వెళ్లే మెట్ల మార్గాన్ని భక్తులు దీపాలతో అలంకరించడంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. దీపాల వెలుగులు, భక్తుల జయజయధ్వానాలతో కొండ ప్రాంతం భక్తిమయంగా మారింది. ముఖ్యంగా భక్తులు పెద్ద ఎత్తున 'జై శ్రీరామ్.. జై హనుమాన్' అంటూ చేసిన నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆదోని పట్టణంతో పాటు పరిసర గ్రామీణ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని దీపోత్సవంలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమైంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ శ్రీ రణమండల ఆంజనేయస్వామి వారి దివ్య ఆశీస్సులు ఆదోని పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలందరిపై ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. జై శ్రీరామ్! జై హనుమాన్!

వైభవంగా కార్తీక పౌర్ణమి ఉత్సవాలు.

మల్లయ్య చాలా వద్ద గుహలో వెలసిన మల్లేశ్వరుడు
పూజలందుకుంటున్న భైరవ స్వామి
భైరవ స్వామి ఆలయం భైరవేశ్వర ఆలయానికివెళ్లే దారి





ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 24 నంది పత్రిక నల్లమల ప్రకృతి సోయగాలుల నడుమ వెలసిన భైరవకుండాల వద్ద భైరవేశ్వర ఆలయంలో మంగళవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. కార్తీక మాసాల సందర్భంగా నంద్యాల, కడప, అన్నమయ్య, అనంతపురం, మైదుకూర్, పోరుమామిళ్ల, జ్యోతి మండలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మూడు రోజులు ఆలయంలో పూజలు ఉత్సవాలలో పాల్గొంటారని కమిటీ సభ్యులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థమై ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 208 మంది మహిళలతో అఖండ దీపోత్సవం, శివపార్వతుల కల్యాణోత్సవం, గణపతి, చండి, పూర్ణహుతి హోమాలు వేద పండితుల ఆధ్వర్యంలో జరుగుతాయి. వివిధ ప్రాంతాల నుంచి కళాకారులతో సాంస్కృతిక భజన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్తీక పౌర్ణమి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు మునీయ స్వామి (కాశి నాయన) తెలిపారు



ప్రపంచ మేయర్ల సదస్సుకు కర్నూలు మేయర్, కమిషనర్

ముంబైలో ఈ నెల 25, 26, 27 తేదీల్లో నిర్వహణ





కర్నూల్ సిటీ నంది పత్రిక కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ బొల్లెద్దుల విజయ ప్రత్యూష, కమిషనర్ చల్లా ఓబులేసు మంగళవారం మధ్యాహ్నం ముంబై పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ (ఏఐఐఎల్ఎస్‌జీ) శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 25, 26, 27 తేదీల్లో ముంబైలోని ఫెయిర్‌మాంట్ హోటల్‌లో నిర్వహించనున్న 3వ ప్రపంచ మేయర్ల సదస్సులో వీరు పాల్గొననున్నారు. ఈ సదస్సులో దేశ, విదేశాలకు చెందిన మేయర్లు, నగర పాలక సంస్థల ప్రతినిధులు, పట్టణాభివృద్ధి నిపుణులు పాల్గొననున్నారు. 2047 నాటికి నగరాల రూపకల్పన, కృత్రిమ మేధస్సుతో పట్టణ పాలన, వ్యర్థాల నిర్వహణ, వాతావరణ మార్పులను ఎదుర్కోవడం, సుస్థిర పట్టణ రవాణా తదితర అంశాలపై చర్చించనున్నారు. పట్టణ పాలనలో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను పరస్పరం పంచుకోవడంతో పాటు నగరాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అంశాలపై అభిప్రాయాలను వెల్లడించనున్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయం లో సత్యనారాయణ స్వామి వ్రతాలు

హన్మకొండ జిల్లా గోపాల్ పూర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో కార్తీక పౌర్ణమి పండగ సందర్భంగా సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి.ముందుగా గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం శ్రీ సత్యనారాయణ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు దంపతులు ఒకేచోట

భారత రాజ్యాంగ 77వ దినోత్సవ కార్యక్రమానికి మేజిస్ట్రేట్

డాక్టర్ పసుపులేటి శంకర్



భారత ప్రభుత్వ కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ నిర్వహించే భారత రాజ్యాంగ 77వ దినోత్సవ కార్యక్రమానికి మైదుకూరు స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.కడప జిల్లా ప్రొద్దుటూరులోని ఎస్.ఆ ర్.ఐ .టి ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 26వ తేదీన మై భారత్ కేంద్రం, కడప జిల్లా శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది.ఈ సందర్భంగా విద్యార్థులకు తగు విషయాలు వివరించాలని కోరుతూ కడప మై భారత్ కేంద్రం జిల్లా యువజన అధికారి దీపక్ జేమ్స్ మేజిస్ట్రేట్ శంకర్ ను ఆహ్వానించారు.

రుద్రవరంలో వైభవంగా గౌరమ్మ ప్రతిష్టాపన



రుద్రవరం ప్రతినిధి నవంబర్ 24 (నంది పత్రిక): కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని రుద్రవరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మట్టి గౌరమ్మ ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. తరతరాలుగా వస్తున్న పూర్వీకుల ఆచారం ప్రకారం, కుమ్మరి వారి ఇంటి నుండి మంగళవాయిద్యాల నడుమ మట్టి గౌరమ్మను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారిశాలలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిశాలలో తొమ్మిది రోజుల పాటు నిత్య పూజలు, కుంకుమార్చనలు, భజనలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హిందూ సంప్రదాయంలో గౌరమ్మ (పార్వతీ దేవి) సౌభాగ్యానికి, ఐశ్వర్యానికి, ప్రకృతికి ప్రతీకగా నిలుస్తుంది. ముఖ్యంగా పవిత్రమైన కార్తీక మాసంలో మట్టితో చేసిన గౌరమ్మను ఆరాధించడం వల్ల భూమాత అనుగ్రహంతో పాటు అమ్మవారి కృప లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. నిత్యం గౌరమ్మను పూజించే మహిళలకు అఖండ సౌభాగ్యం, మాంగల్య బలం చేకూరుతాయని, కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరుస్తాయని పురాణాలు చెబుతున్నాయి. పర్యావరణ హితంగా మట్టి విగ్రహాన్ని పూజించడం ద్వారా ప్రకృతిని గౌరవించే గొప్ప సంస్కృతిని మన పూర్వీకులు అందించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి హారతులు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. తొమ్మిది రోజుల పాటు జరగనున్న ఈ వేడుకల్లో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

పారిశుద్ధ్య పర్యవేక్షణ విధిగా తనిఖీలు చేయాలి

పారిశుద్ధ్య పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి
సిబ్బంది పనితీరుపై నిత్యం నిఘా ఉంచాలి
చెత్తాచెదారం ఉన్న ప్రాంతాలను గుర్తించి
కార్మికులకు దిశానిర్దేశం చేయాలి
పారిశుద్ధ్య పర్యవేక్షకులు విధుల్లో అలసత్వం వహిస్తే ఇంటికే..
నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూల్ సిటీ నంది పత్రిక నగరంలోని పారిశుద్ధ్య నిర్వహణపై పర్యవేక్షకులు విధిగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, సిబ్బందికి దిశానిర్దేశం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. మంగళవారం ఆయన ధర్మపేట, కొత్తపేట, కేసీ కెనాల్ వినాయక ఘాట్, తుంగభద్ర నది ఒడ్డున ఉన్న సంకల్ బాగ్, సాయిబాబా గేరి ప్రాంతాల్లోని పుష్కర ఘాట్‌లలో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. కొత్తపేటలో పారిశుద్ధ్య కార్మికురాలు శుభ్రం చేసిన చెత్తను డస్ట్‌బిన్‌లో వేయకుండా కింద పారవేయడం, దగ్గర్లో వాణిజ్య దుకాణాల ఎదుట చెత్తాచెదారం పేరుకుపోవడం, అలాగే సమీపంలోని ఫుట్‌పాత్‌పై చెత్తాచెదారం ఉండటంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని పారిశుద్ధ్య నిర్వహణ, సిబ్బంది పనితీరును నిత్యం సమీక్షిస్తూ పర్యవేక్షకులు పనిచేయాలని, కేవలం ఒకే చోట ఉండటం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. పారిశుద్ధ్య సిబ్బంది విధుల నిర్వహణ తీరును నిత్యం పర్యవేక్షించాలని, ఏయే ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోయిందో గుర్తించి సంబంధిత కార్మికులకు స్పష్టమైన దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. వాణిజ్య దుకాణదారులు షాపు ఎదుట చెత్తాచెదారం ఉంచితే జరిమానా విధించాలని ఆదేశించారు. ప్రతి వార్డులో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షకులు బాధ్యతగా వ్యవహరించాలని, విధుల్లో అలసత్వం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించని వారు విధుల నుంచి ఇంటికి వెళ్లాల్సి వస్తుందని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు ఫరుక్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

26న పంచాయతీ ఎన్నికలు..

ప్రత్యేక హోలీసు బలగాలతో బందోబస్తు

చాగలమర్రి, నవంబర్ 24 నంది పత్రిక పల్లెల్లో పంచాయతీ ఎన్నికల నగార మ్రోగడంతో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. సర్పంచు, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ బరిలో ఉన్న అభ్యర్థులు 26న జరిగే పోలింగ్ కు సమాయత్తమవుతున్నారు. ఓటు వేసేందుకు ఓటర్లు ఎక్కువ శాతం ఆసక్తిని చూపడంతో ఎన్నికల సందడి నెలకొంది. మండల కేంద్రమైన చాగలమర్రిలో ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు ఇరువర్గాల వారిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసు వర్గాల నుంచి విశ్వసనీయ సమాచారం. దాడులకు పాల్పడిన కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం చాగలమర్రి మండలం పై ప్రత్యేకంగా ఉంచి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నారు.



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #2-189, journalist colony, lakshmi narasimha swamy temple back side, Pulivendula Town, Y.S.R Kadapa District, Andhra Pradesh -PinCode:-516390, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:- APTEL/26/A6827 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

గురునానక్ జయంతి సందర్భంగా గురుద్వారాలో ప్రత్యేక ప్రార్థనలు



కర్నూల్ సిటీ నంది పత్రిక గురునానక్ జయంతి సందర్భంగా కర్నూలు నగరంలోని 18వ వార్డు బుధవారపేట గురుద్వారాన్ని సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న కర్నూలు నగర డిప్యూటీ మేయర్ అంబిలి కాశీ విశ్వనాథ్ , తెలుగు యువత అధ్యక్షులు అబ్బాస్ . ఈ సందర్భంగా గురుద్వారా సంఘ సభ్యులతో సమావేశమై, సంఘానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయ సహకారాలను అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గురుద్వారా సంఘ సభ్యులు డిప్యూటీ మేయర్ అంబిలి కాశీ విశ్వనాథ్ ని, తెలుగు యువత అధ్యక్షులు అబ్బాస్ ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. మత సామరస్యం, సోదరభావం, పరస్పర గౌరవం, సేవాభావంతో ప్రజలకు అండగా నిలవడమే తమ లక్ష్యమని, మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్" నినాదంతో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

కల్లూరు మండలంలో 3 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం...

15 సర్పంచ్ స్థానాలకు పోటీ



కర్నూలు సిటీ నంది పత్రిక కర్నూలు జిల్లా కల్లూరు మండలం లో మొత్తం 18 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 18 గ్రామాల పంచాయతీ సర్పంచు స్థానాలకు ఎన్నికల షెడ్యూలు విడుదల చేశారు. మంగళవారం నామినేషన్ల ప్రక్రియలో భాగంగా అభ్యర్థులు నామినేషన్ విత్ డ్రా చేసేందుకు చివరి రోజు. మండలంలోని మూడు గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు లేకుండా ఆయా గ్రామాల పెద్దలు పోటీదారులు సమావేశం నిర్వహించుకుని ఏకగ్రీవం చేసుకున్నారు. కొంగనపాడు గ్రామ సర్పంచ్ స్థానాన్ని తెలుగు నాగయ్య, ఉప సర్పంచ్ గా గడ్డం కేశవరెడ్డి తో పాటు పదిమంది వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవం అయ్యారు. పుసులూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా స్వామి దేవి ఎస్సీ ఉమెన్ ఎంపికైనదని ఉప సర్పంచ్ ఎన్నికను వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. చెట్ల మల్లాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాన్ని కృష్ణవేణి ఉప సర్పంచ్ గా రామేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అని ఎన్నికల అధికారులు తెలిపారు. మండలంలో మిగిలిన 15 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని, ఈనెల 29వ తేదీన ఉదయం ఏడు గంటల నుంచి 1:00 వరకు పోలింగ్ ఉంటుందని, మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు.

అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో లబ్ధి పొందాలనుకోవడం మంచి పద్ధతి కాదు: మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



కర్నూల్ సిటీ నంది పత్రిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల బరిలో నిలిచిన ప్రత్యర్థి అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేసి, బెదిరింపులకు పాల్పడి రాజకీయ లబ్ధి పొందాలని చూడడం మంచి పద్ధతి కాదని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ తీవ్రంగా విమర్శించారు. నిజంగా రెండున్నర సంవత్సరాల పాలనలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి ఉంటే నేడు అభ్యర్థులను బెదిరించాల్సిన దుస్థితి ఎందుకు వస్తుందని ఆమె ప్రశ్నించారు.పత్తికొండ నామినేషన్ల పరిశీలన కేంద్రంలోకి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరబడి అధికారులను బెదిరించడంతో పాటు నామినేషన్ పత్రాలను చించివేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు. పత్తికొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వార్డు సభ్యుల స్థానాలను ఏకగ్రీవం చేసుకోవాలనే దురుద్దేశంతో అధికారుల కళ్లుగప్పి నామినేషన్ పత్రాల్లో తప్పుడు అంకెలు నమోదు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ప్రజాక్షేత్రంలో తాము చేసిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందించిన సేవలను వివరించి ఎన్నికల్లో ప్రజల మద్దతుతో గెలుపొందాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు హితవు పలికారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పోరాడే ధైర్యం లేక అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష అభ్యర్థులను బెదిరించడం, నామినేషన్ ప్రక్రియకు ఆటంకాలు సృష్టించడం ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించారు.పత్తికొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సృష్టిస్తున్నారని ఆరోపిస్తున్న అరాచకాలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల అధికారులు తక్షణమే స్పందించి పోలీసు బందోబస్తును మరింత కట్టుదిట్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పత్తికొండలో జరుగుతున్న ఎన్నికల అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కంగాటి శ్రీదేవమ్మ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ ప్రతి అభ్యర్థికి స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల యంత్రాంగంపై ఉందని ఆమె స్పష్టం చేశారు.

కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని విజయవాడ కనకదుర్గ భవాని దీక్షలు ప్రారంభం

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 24 నంది పత్రిక ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప నగర్ లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కాళికామాత అమ్మవారి ఆలయంలో మంగళవారం శ్రీ విజయవాడ కనక దుర్గా భవాని దీక్షలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్తీక పౌర్ణమి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి 41వ మండల దీక్షలను చేపట్టారు. గురుస్వాములు విల్లనూరు చంద్రశేఖరచారి భవాని దీక్షలను స్వీకరించిన భక్తులకు మాల ధారణం చేశారు. శ్రీ కాళికామాత అమ్మవారికి భవాని భక్తులు విశేష పూజలు నిర్వహించారు.



డిసెంబర్ 7న ఛలో పార్లమెంటును జయప్రదం చేద్దాం

ఏ ఐ వై ఎఫ్, ఏఐఎస్ఎఫ్



కర్నూల్ సిటీ నంది పత్రిక అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐ యస్ యఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై యఫ్) జాతీయ సమితి పిలుపు మేరకు ఓట్ల దొంగ జ్ఞానేశ్ కుమార్ ను తొలగించాలని, ఉద్యోగులైన కల్పించండి గద్దెనైన దిగండి అనే నినాదంతో డిసెంబర్ 7వ తేదీన పార్లమెంట్ మార్చ్ (చలో ఢిల్లీ) పిలుపునివ్వడం జరిగిందని ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు యువకులు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వీరేష్ లు పిలుపునిచ్చారు మంగళవారం నాడు స్థానిక సి ఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసులు వీరేష్ లు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శిగా జ్ఞానేశ్ కుమార్ అధికారం చేపట్టిన నాటినుండి ఉద్దేశపూర్వకంగా దేశంలో దాదాపు 13 కోట్ల మంది ఓట్లను తొలగించి ఉద్దేశపూర్వకంగా బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టడానికి సహకరించి భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నాడని కావున జ్ఞానేశ్ కుమార్ వెంటనే బర్తరప్ చేసి సార్ ప్రక్రియ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, అదేవిధంగా బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టి 12 సంవత్సరాలు దాటినప్పటికీ ఎన్నికల్లో వారు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు ధర దత్తం చేస్తూ నిరుద్యోగ భారతంగా మారుస్తున్నాడని కావున నరేంద్ర మోడీ గారు మీరు ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలైన ఇవ్వండి చేతకాకపోతే గద్దె దిగండి నాదంతో అదేవిధంగా దేశవ్యాప్తంగా విద్యార్థులకు శాపంగా మారిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, దేశవ్యాప్తంగా జరిగే వివిధ పోటీ పరీక్షల నిర్వహణలో పేపర్ లీకులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 7వ తేదీన చలో ఢిల్లీ పార్లమెంట్ మార్చి నిర్వహించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు యువకులు, నిరుద్యోగులు పాల్గొని అసమర్థత బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు బి నాగరాజు ఎం బీసన్న, నగర నాయకులు చంటి, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అభిషేక్, నగర నాయకులు అర్జున్ తదితరులు పాల్గొన్నారు..

నాగిరెడ్డిపల్లిలో కూటమి భారీ ప్రచార ర్యాలీ.. పల్లవి తిమ్మసముద్రంకి మద్దతుగా కదిలిన నేతలు

మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ర్యాలీ ప్రారంభం..

మంచం గుర్తుకు ఓటేయాలని పల్లవి విజ్ఞప్తి



నందలూరు (నందిపత్రిక ప్రతినిధి) నవంబర్ 24: కడప జిల్లా నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారం చివరి రోజు కూటమి అభ్యర్థి పల్లవి తిమ్మసముద్రం కి మద్దతుగా కూటమి నేతలు భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు. ముందుగా నాగిరెడ్డిపల్లిలోని మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు.నాగిరెడ్డిపల్లి నుంచి అరవపల్లి ఆర్ఎస్ రోడ్డు మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో కూటమి సర్పంచ్ అభ్యర్థి పల్లవి తిమ్మసముద్రం కి మద్దతుగా జనసేన పార్లమెంట్ నాయకుడు ఎల్లటూరు శ్రీనివాసరాజు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ర్యాలీలో అభ్యర్థి పల్లవి ప్రజలకు అభివాదం చేస్తూ, ప్రతి ఒక్కరినీ నమస్కరిస్తూ తనకు మంచం గుర్తుపై ఓటు వేసి, వేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార ర్యాలీలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు వేల సంఖ్యలో పాల్గొని కూటమి అభ్యర్థికి మద్దతుగా నినాదాలు చేస్తూ ర్యాలీని ఉత్సాహంగా కొనసాగించారు.

కార్తీక దీపకాంతులతో దేదీప్యమానంగా వెలుగొందిన మహానంది పుణ్యక్షేత్రం...





వైభవంగా జ్వాలాతోరణం, కోటి దీపోత్సవం

జ్వాలాతోరణ దర్శనం సర్వపాపహరణం : వేదపండితులు

పోటెత్తిన భక్తజనం

మహానంది, నవంబర్ 24 (నంది పత్రిక):-

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ శైవక్షేత్రం మహానంది భక్తులతో కిటకిటలాడింది. మంగళవారం తెల్లవారుజాము నుంచే వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు క్షేత్రానికి తరలివచ్చారు. స్థానిక కోనేరులలో పుణ్యస్నానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు స్వామివారికి అభిషేకార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి పౌర్ణమి నోములు నోచుకున్నారు.

వైభవంగా జ్వాలాతోరణం, కోటి దీపోత్సవం:

సాయంత్రం ఆలయ ప్రాంగణంలో జ్వాలాతోరణం మరియు కోటి దీపోత్సవ వేడుకలను అత్యంత సంప్రదాయబద్ధంగా, కనులపండువగా నిర్వహించారు. ముందుగా ఆలయ ఈవో ఎన్. శ్రీనివాస రెడ్డి, చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని నేతృత్వంలో శ్రీ కామేశ్వరి దేవి, మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం గర్భాలయంలోని అఖండ దీపం నుండి వెలిగించిన దివ్యజ్యోతితో జ్వాలాతోరణాన్ని ప్రజ్వలింపజేశారు. తర్వాత వేలాదిమంది భక్తుల సమక్షంలో కోటి దీపోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

జ్వాలాతోరణ విశిష్టత:

ఈ సందర్భంగా వేద పండితులు రవిశంకర్ అవధాని మాట్లాడుతూ..

జ్వాలాతోరణ దర్శనంతో సర్వ పాపాలు నశించి, గ్రహ పీడలు, భూతప్రేత బాధలు తొలగిపోయి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. సాక్షాత్తు పార్వతీదేవి జ్వాలాతోరణం కింద మూడుసార్లు నడిచి పరమశివుని దర్శించుకున్నట్లు పురాణాలు చెబుతున్నాయని వివరించారు.

భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్పీ సుస్మిత ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.











సర్పంచ్ అభ్యర్థులకు సూచనలు చేస్తున్న నాయకులు

పుట్టపర్తి నియోజకవర్గం లో ఓటు శాతనాన్ని పెంచే దిశగా చూడాలి

సమయం తక్కువగా ఉంటుంది కాబట్టి వీలైనంత త్వరగా వచ్చి ఓటు హక్కును నియోగించుకోండి

ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ



కర్నూల్ సిటీ నంది పత్రిక సత్యసాయి జిల్లా, పుట్టపర్తి నియోజకవర్గం, కొత్తచెరువు మండలంలోని పలు గ్రామాల్లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పల్లె రఘునాథ్ రెడ్డి , పుట్టపర్తి నియోజకవర్గ పరిశీలకులు, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ పాల్గొని సర్పంచ్ అభ్యర్థులకు, వార్డు మెంబర్లకు దిశానిర్దేశం చేశారు. పోలింగ్ జరిగే రోజు సమయం తక్కువగా ఉంటుందని, ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే పోలింగ్ ఉంటుందని ఈ తక్కువ సమయంలోనే ఓటర్లందరినీ మరియు దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి కూడా తెలియజేసి పోలింగ్ బూతులకు వచ్చేలా చూడాలని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేయాలని వారికి సూచించారు.కూటమి పార్టీ – కొత్తచెరువు మండలం నాలుగు గ్రామాల టీడీపీ సర్పంచ్ అభ్యర్థులు.సత్యసాయి జిల్లా, కొత్తచెరువు మండలం, నారేపల్లి గ్రామం – దేమాసప్ప అక్కమ్మ . మైలసముద్రం గ్రామం – మానేని రామాంజినమ్మ . కొడపగానిపల్లి గ్రామం – మేకల రామ్మోహన్. మైలేపల్లి గ్రామం – వీరప్ప శివ . ఈ సమావేశంలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసిన రామచంద్రపురం సర్పంచ్ బబ్బురి శిరీష



దొర్నిపాడు నవంబర్ 24 నంది పత్రిక దొర్నిపాడు మండలం రామచంద్రాపురం గ్రామపంచాయతీకి సర్పంచిగా ఎన్నికైన బబ్బురి శిరీష మంగళవారం నాడు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆమెను కలిసి పుష్పగుచ్ఛ అందించి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బబూరి లక్ష్మి శిరీషను ఎమ్మెల్యే అభినందించారు తమ గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యేను ఆమె కోరారు ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ బబ్బురి వెంకటస్వామి వార్డు కమిటీ సభ్యులు టిడిపి నాయకులు భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు

రాజకీయ సవాళ్లు.. ప్రతిసవాళ్లతో హనుమకొండలో ఉద్రిక్తత!

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని హనుమకొండలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య రాజకీయ సవాళ్లు, ప్రతిసవాళ్లు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇరు పార్టీల నేతల మధ్య మాటల యుద్ధం, పరస్పర విమర్శలు ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. రాజకీయ ఆధిపత్యం కోసం పోరాడటం కంటే ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ నేతల మధ్య నెలకొంటున్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టకుండా పరస్పర ఆరోపణలు, సవాళ్లతో కాలం గడపడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

సర్పంచ్ ఎన్నికలకు పోలీసుల పటిష్ట భద్రత

శిరివెళ్లలో భారీ పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్

300 మంది పోలీసులతో బందోబస్తు

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

నంద్యాల ఏఆర్ అడిషనల్ ఎస్పీ , ఆళ్లగడ్డ డీఎస్పీ రవికుమార్



శిరివెళ్ల : (నంది పత్రిక) గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు నంద్యాల జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు శిరివెళ్ల పట్టణంలో పోలీసు అధికారులు , సిబ్బంది భారీ స్థాయిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. , ఏఆర్ అడిషనల్ ఎస్పీ , ఆళ్లగడ్డ డీఎస్పీ రవికుమార్ , సీఐ , ఎస్సై , స్పెషల్ పార్టీ , సివిల్ పోలీసు బలగాలు సమన్వయంతో కవాతులో నిర్వహించారు.

పట్టణంలోని ప్రధాన వీధులు , సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించారు.

ఎన్నికల సమయంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని , ప్రజలకు భద్రతపై పూర్తి భరోసా కల్పించడమే ఫ్లాగ్ మార్చ్ ప్రధాన ఉద్దేశమని పోలీసు శాఖ అధికారులు తెలిపారు.ఏఆర్ నంద్యాల అదనపు ఎస్పీ మాట్లాడుతూ... సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామని , ఎన్నికల బందోబస్తు కోసం సుమారు 300 మంది పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. ఓటర్లలో ఎలాంటి భయాందోళనలు లేకుండా పోలీసుల ఉనికిపై భరోసా కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు.ఎన్నికల సమయంలో ఏవైనా సమస్యలు తలెత్తితే స్థానిక సీఐ , ఎస్సై అధికారులకు సమాచారం అందించాలని , ఫిర్యాదు అందిన వెంటనే పోలీసు బలగాలు సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాయని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా ఆళ్లగడ్డ డీఎస్పీ రవికుమార్ మాట్లాడుతూ... సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలందరూ స్వేచ్ఛగా , నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎవరూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడరాదని , గొడవలు , అల్లర్లు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటు వేసిన అనంతరం ప్రజలు తమ ఇళ్లకు వెళ్లాలని , అనవసరంగా బయట ప్రాంతాల్లో గుమిగూడరాదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు , అనుమానాలు ఎదురైనా సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా , పారదర్శకంగా జరిగేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు.

కష్టజీవి కడుపు కొట్టిన 'మైనర్' దొంగలు..

48 గంటల్లోనే కటకటాల్లోకి!

చాకచక్యంగా చోరీ సొత్తును రికవరీ చేసిన కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు

4 తులాల బంగారం, రూ.45 వేల నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం

కేసును వేగంగా ఛేదించిన సీఐ బి.వి. విక్రమ సింహ బృందం



నంది పత్రిక కర్నూలు ప్రతినిధి రెక్కాడితే గానీ డొక్కాడని ఓ కష్టజీవి ఇంట్లో కన్నం వేసి, ఆమె కష్టార్జితాన్ని దోచుకెళ్లిన ఇద్దరు మైనర్ బాలుర ఆట కట్టించారు కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు. కేసు నమోదైన కేవలం 48 గంటల్లోనే నిందితులను అదుపులోకి తీసుకోవడమే కాకుండా, చోరీకి గురైన సొత్తు మొత్తాన్ని నూటికి నూరు శాతం రికవరీ చేసి పోలీసుల దక్షతను మరోసారి నిరూపించారు.

అసలేం జరిగింది? కర్నూలు ఏపీఎస్పీ రెండవ బెటాలియన్‌లో దోబీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న చాకలి భారతి ఇంట్లో ఈ నెల 16న దొంగతనం జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి చొరబడిన దుండగులు 4 తులాల బంగారు ఆభరణాలు, రూ.45,000 నగదు, ఒక సెల్‌ఫోన్‌ను ఎత్తుకెళ్లారు. కష్టపడి సంపాదించుకున్న సొమ్ము పోవడంతో లబోదిబోమన్న బాధితురాలు ఈ నెల 22న నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సీఐ మార్క్ దర్యాప్తు.. 48 గంటల్లోనే ఛేదన:

బాధితురాలి ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన నాల్గవ పట్టణ సీఐ బి.వి. విక్రమ సింహ ఈ చోరీని సవాలుగా తీసుకున్నారు. సాంకేతిక ఆధారాలు, స్థానిక నిఘాతో దర్యాప్తును వేగవంతం చేశారు. నేరస్తులు ఎవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదన్న రీతిలో గాలింపు చేపట్టి, మంగళవారం (నవంబర్ 24) మాధవనగర్‌కు చెందిన ఇద్దరు మైనర్ బాలురను (జువైనల్స్) అదుపులోకి తీసుకున్నారు.

స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు:

నిందితుల వద్ద నుండి దొంగిలించబడిన సొత్తు మొత్తాన్ని పోలీసులు రికవరీ చేశారు. ఇందులో:

2 తులాల బంగారు చైన్ (1)

అర తులం బంగారు చైన్ (1)

బంగారు కమ్మలు (1 జత), మాటీలు (1 జత)

చిన్నపిల్లల బంగారు కమ్మలు (1 జత)

రూ. 45,000 నగదు

ఒక సెల్‌ఫోన్ ఉన్నాయి.

కష్టజీవి కన్నీరు తుడిచి, అత్యంత వేగంగా కేసును ఛేదించి సొత్తును రికవరీ చేసిన సీఐ బి.వి. విక్రమ సింహ మరియు సిబ్బందిని ఉన్నతాధికారులతో పాటు స్థానికులు అభినందిస్తున్నారు.

బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరం



మహానంది నవంబర్ 24 (నంది పత్రిక):- బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు స్పష్టం చేశారు.మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థినులకు మరియు గ్రామ మహిళలకు బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.చిన్న వయసులోనే వివాహాలు చేయడం వల్ల బాలికలు శారీరకంగా, మానసికంగా తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతారని వివరించారు.అంతేకాకుండా వారి విద్యాభ్యాసం మధ్యలోనే ఆగిపోయి, భవిష్యత్తు అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టం ప్రకారం అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098 లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు మరియు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

భక్తుల సేవలో దాతలు



మహానంది నవంబర్ 24 (నంది పత్రిక):- కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మహానంది క్షేత్రానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.భక్తుల ఆకలిదప్పులు తీర్చేందుకు పలువురు స్వచ్ఛంద సేవకులు ప్రత్యేక సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.గరుడ నంది సమీపంలో దగ్గుపాటి హరికిషన్ కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, శ్రీ కామేశ్వరి కళ్యాణమండపం వద్ద తిమ్మాపురం గ్రామానికి చెందిన పులిబండ్ల కుటుంబ సభ్యులు, శ్రీనగరం వద్ద మహానంది విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు.



2 వేల మంది పోలీసులతో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యం.

ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.

ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, అల్లర్లకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు.

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు జిల్లాలో ఈ నెల 26వ తేదీన జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని ముందస్తు భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ బుధవారం తెలిపారు.మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని 8 మండలాల పరిధిలో మొత్తం 148 గ్రామ పంచాయతీలకు గాను 13 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా, మిగిలిన 135 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి.

జిల్లావ్యాప్తంగా మొత్తం 1,420 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా వీటిలో 52 అత్యంత సమస్యాత్మక (హైపర్ సెన్సిటివ్), 67 సమస్యాత్మక (సెన్సిటివ్), 1,301 సాధారణ (నార్మల్) పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. ఆయా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు, 20 డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సుమారు 120 మంది పోలీసు అధికారులతో పాటు 1,600 మంది సివిల్ పోలీసులు, 300 మంది ఏఆర్ పోలీసులు, 6 ప్లటూన్ల ఏపీఎస్పీ బలగాలను బందోబస్తు విధుల్లో మోహరించామన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతర పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేందుకు 70 రూట్ మొబైల్స్, 25 స్ట్రైకింగ్ ఫోర్సులు, 25 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు , 7 డిఎస్పీ స్ట్రైకింగ్ ఫోర్సులు, 8 ఫ్లయింగ్ స్క్వాడ్ లు, 8 బార్డర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు, గొడవలకు కారణమైనవారు, ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నామన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని జిల్లావ్యాప్తంగా కఠినంగా అమలు చేస్తున్నామన్నారు.

ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించి అమలులో ఉన్న చట్టపరమైన ఆంక్షలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. 163 బీఎన్ఎస్ఎస్ (గతంలో 144 సెక్షన్), పోలీస్ యాక్ట్ 30 నిబంధనలు అమల్లో ఉంటాయని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో అనవసరంగా గుంపులుగా గుమికూడరాదని, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే పోలింగ్ కేంద్రాల నుంచి వెళ్లిపోవాలని సూచించారు.ఎన్నికల ఫలితాల అనంతరం అభ్యర్థులు, వారి మద్దతుదారులు సంయమనం పాటించాలన్నారు. విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడం, బాణసంచా కాల్చడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి నిష్పక్షపాతంగా, అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు, ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని , ప్రశాంతమైన, స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖకు ప్రజలందరూ సహకరించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.



మహనీయుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 220వ జయంతి వేడుకల్లో పాల్గొనడం గర్వకారణం

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కైపా పద్మలతారెడ్డి



కర్నూల్ సిటీ నంది పత్రిక భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తొలి విప్లవ వీరుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన రేనాటి సూర్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 220వ జయంతి సందర్భంగా కర్నూలులోని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సర్కిల్ వద్ద ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఆయన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి, దేశభక్తి నేటి తరాలకు ఎప్పటికీ ఆదర్శప్రాయం. అలాంటి మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవాసమితి, కర్నూలు కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక అభినందనలు.ఆ మహనీయుని పోరాట స్ఫూర్తి మనందరికీ స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షిస్తున్నాను.

బుర్రారెడ్డిపల్లె గ్రామ సర్పంచ్ గా కాకర్ల యువరేఖను గెలిపించండి.

బుర్రారెడ్డిపల్లెలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ఇంటింటి ప్రచారం --కేంద్ర, కూటమి ప్రభుత్వ పథకాలను వివరించిన అభిరుచి మధు.

దొర్నిపాడు నవంబర్ 24 నంది పత్రిక :గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బుర్రారెడ్డిపల్లెలో కూటమి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం ముమ్మరంగా సాగింది. సంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు గ్రామంలో పర్యటించి, విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల యువరేఖకు 'కత్తెర' గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ప్రచారంలో భాగంగా అభిరుచి మధు న్యాయవాది, కాకర్ల రమేష్ చౌదరి తో కలిసి గ్రామంలోని ప్రతి వీధిలో తిరుగుతూ, ప్రతి గడపకూ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆయన ఓటర్లకు వివరంగా తెలియజేశారు. పథకాల ఫలాలు ప్రతి కుటుంబానికి అందాలంటే కూటమి అభ్యర్థి విజయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామ సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రజలంతా ఏకతాటిపైకి రావాలని అభిరుచి మధు పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి కాకర్ల యువరేఖకు అండగా నిలవాలని, 'కత్తెర' గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధుతో పాటు స్థానిక కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు పాల్గొని కూటమి అభ్యర్థికి మద్దతుగా ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు.



మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

8 మండలాల్లో 107 గ్రామ పంచాయతీలు, 975 వార్డులకు నవంబర్ 26న పోలింగ్
పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు
ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠకు వివరించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

నంద్యాల బ్యూరో, నవంబర్ 24(నంది పత్రిక):- రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నవంబర్ 26వ తేదీన నిర్వహించనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠకు వివరించారు. మంగళవారం అమరావతిలోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించారు. నంద్యాల కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా పంచాయతీ అధికారి ఫణికుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 26న జరగనున్న మొదటి విడత ఎన్నికల్లో జిల్లాలోని 8 మండలాల పరిధిలో 107 గ్రామ పంచాయతీలు, 975 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన పోలింగ్ సిబ్బంది నియామకం, విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు.

ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఎన్నికల నియమావళి అమలుతో పాటు పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించేలా సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తి చేసేలా చర్య చేపట్టామని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు.

ఇద్దరు మైనర్ బాలురు లను అదుపులోకి తీసుకొని చోరీ సొత్తు రికవరీ చేసిన కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు.



కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు ఏపీఎస్పీ రెండవ బెటాలియన్‌లో దోబీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న చాకలి భారతి ఇంటిలో, ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో గత తేదీ 16.11.2026న గుర్తుతెలియని వ్యక్తులు ఇంటిలోకి ప్రవేశించి బంగారు 4 తులాల ఆభరణాలు, 45 వేల రూపాయలు నగదు మరియు ఒక సెల్‌ఫోన్‌ను దొంగిలించారు అన్న ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో తేదీ 22.11.2026న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.ఈ కేసులో భాగంగా ఈ రోజు అనగా 24.11.2026 న మాధవ నగర్ కి చెందిన ఇద్దరు జూవేనైల్ లను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి దొంగిలించబడిన క్రింది సొత్తును రికవరీ చేయడం జరిగింది.

రికవరీ చేసిన సొత్తు వివరాలు:2 తులాల బంగారు చైన్..1 అర తులం బంగారు చైన్..1 బంగారు కమ్మలు ఒక జతఒక జత మావిటీలు.ఒక జత చిన్నపిల్లల బంగారు కమ్మలు.నగదు రూ.45,000/-. ఒక సెల్‌ఫోన్.రికవరీ చేయడం జరిగింది.

భోగాపురం జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం







ఆగి ఉన్న ట్యాంకర్‌ను ఢీకొట్టిన థార్ ఐదుగురు దుర్మరణం

విజయనగరం బ్యూరో చీఫ్ నవంబర్ 24 నంది పత్రిక

విజయనగరం జిల్లా భోగాపురం మండలం జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం అత్యంత విషాదకర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సుందరపేట వద్ద ఆగి ఉన్న ఒక ట్యాంకర్ లారీని థార్ వాహనం వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

శ్రీముఖలింగం దర్శనం ముగించుకుని వస్తుండగా విషాదం:

పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితులు శ్రీకాకుళం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగం దర్శనం ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. నాతవలస టోల్ గేట్ దాటిన కొద్దిసేపటికే, సుందరపేట వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్యాంకర్ లారీని (రాణ 05 దీజు 5141) వీరి థార్ వాహనం (ఒర్రా 40 ఖూ 0007) అత్యంత వేగంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన వేగానికి థార్ వాహనం లారీ కిందకు దూసుకుపోయి పూర్తిగా నుజ్జునుజ్జయింది.

మృతుల వివరాలు

ఈ ప్రమాదంలో మరణించిన వారంతా విశాఖపట్నం పరిసర ప్రాంతాలైన మధురవాడ, తగరపువలస, భీమిలికి చెందినవారిగా గుర్తించారు. మృతుల వివరాలు ఇలా ఉన్నాయి:

వాకలపూడి శ్రీను
కుసుమ రంజని
బొర్రా సతీష్
బొర్రా శృతి
కొండపు సూరిబాబు (భీమిలి)

వీరంతా వాహనంలోనే చిక్కుకుపోయి తీవ్ర గాయాలతో ఘటనా స్థలంలోనే మృతి చెందారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ:

ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ అధికారులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం పోలీస్, ఎన్‌హెచ్ఏఐ సిబ్బంది క్రేన్ సహాయంతో నలిగిపోయిన థార్ వాహనం నుంచి మృతదేహాలను బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు.

దర్యాప్తునకు ఆదేశం ఈ ఘోర ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరపాలని విజయనగరం డీఎస్పీని జిల్లా ఎస్పీ ఆదేశించారు. వేగమే ప్రమాదానికి కారణమా లేక డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్ల జరిగిందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. క్షేమంగా ఇళ్లకు తిరిగి వస్తారనుకున్నవారంతా మార్గమధ్యలోనే అనంత లోకాలకు వెళ్లడంతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 24 నంది పత్రిక రాష్ట్రంలో ఈ నెల 26న జరగనున్న తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు, 23 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అధికారులను ఆదేశించారు.మంగళవారం విజయవాడ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల పరిశీలకులు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎన్నికలు, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బంది నియామకం, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత, ఎన్నికల సామగ్రి పంపిణీ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ తదితర అంశాలపై సమీక్షించారు.ఇప్పటికే నిర్వహించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, రానున్న ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అవసరమైన సిబ్బంది, ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేస్తూ స్వేచ్ఛాయుత ఎన్నికలకు అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ

జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇంచార్జి జిల్లా కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మార్గదర్శికాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. తొలి విడత నరసాపురం రెవిన్యూ డివిజన్ పరిధిలో ఆచంట, పెనుగొండ, పెనుమంట్ర , మొగల్తూరు, నరసాపురం మండలాల్లో 90 గ్రామ పంచాయితీలు,1006 వార్డులకు గాను 7 గ్రామ పంచాయతీలు,383 వార్డులు ఏకగ్రీవం కాగా 83 పంచాయతీలకు 623 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ తెలిపారు. అలాగే జిల్లాలో భీమవరం ,తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, మున్సిపాలిటీలకు ఈ నెల 26న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ జరగాలని, గత ఎన్నికలు అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఎన్నికలను సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె అన్నారు. ఎన్నికల లెక్కింపు కూడా ఆలస్యం కాకుండా నిర్దేశించిన సమయంలో జరగాలని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంలో జిల్లా పంచాయతీ అధికారి టి.విజయభాస్కర్ , కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ పి. ప్రభాకర్ , మున్సిపల్ కమిషనర్ ఎం రామచంద్రారెడ్డి, పాల్గొన్నారు.

జి.కొండూరు అభివృద్ధికి కూటమి అభ్యర్థితోనే భరోసా.





పజ్జూరు విజయకుమార్‌ను గెలిపించండి.
-మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్.
కేంద్రం నుంచి గ్రామం వరకు కూటమి పాలనతోనే అభివృద్ధికి సమన్వయం.
కత్తెర గుర్తుపై ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి.
జి.కొండూరులో భారీ ర్యాలీ.
ఎమ్మెల్యే వసంతకు గ్రామస్తుల ఘన స్వాగతం.
పసుపుమయంగా మారిన గ్రామ వీధులు.

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు నవంబర్, 24 నంది పత్రిక

జి.కొండూరు గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధికి కూటమి అభ్యర్థి పజ్జూరు విజయకుమార్‌ను గెలిపించాలని మైలవరం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, మైలవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తాను ఉన్నానని, స్థానికంగా కూడా కూటమి అభ్యర్థి ఎన్నికైతే అన్ని స్థాయిల్లో సమన్వయంతో గ్రామానికి మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.మంగళవారం జి.కొండూరు గ్రామంలో కూటమి సర్పంచ్ అభ్యర్థి పజ్జూరు విజయకుమార్ కు మద్దతుగా నిర్వహించిన భారీ ఎన్నికల ప్రచార ర్యాలీలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు హారతులు పట్టి ఎమ్మెల్యేకు, సర్పంచ్ మరియు వార్డు సభ్యుల అభ్యర్థులకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు అభివాదం చేస్తూ తమ మద్దతు ప్రకటించడంతో గ్రామమంతా పసుపుమయంగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ.. కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న పజ్జూరు విజయకుమార్ నుకత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను తీసుకురావడానికి తాను సంపూర్ణంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఇటీవల జరిగిన ఎన్నికల్లో జి.కొండూరు మండల జెడ్పీటీసీగా రేవతి చంద్రిక ను, ఎంపీపీగా కూటమి అభ్యర్థిని ప్రజలు ఆశీర్వదించి గెలిపించారని గుర్తుచేశారు. పైస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం ఉంటే అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతాయని వివరించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి కోటి మంది సభ్యులు ఉన్నారని, మైలవరం నియోజకవర్గంలోనే సుమారు 70 వేల మంది పార్టీ సభ్యులు ఉన్నారని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కూటమి తరఫున పోటీ చేసేందుకు అనేక మంది ఆసక్తి చూపుతున్నారని, అయితే అవకాశాలు పరిమితంగా ఉండటంతో అందరికీ అవకాశం కల్పించడం సాధ్యం కాదన్నారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో కూటమి సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, 73 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయగా 62 స్థానాల్లో విజయం సాధించామని, కొండపల్లి మున్సిపాలిటీలో 40 వార్డులకు గాను 33 వార్డులను కూటమి కైవసం చేసుకుందని వెల్లడించారు.ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ తల్లికి వందనం ద్వారా పాఠశాలకు వెళ్లే పిల్లలకు, అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందుతోందని పేర్కొన్నారు. గతంలో 2019 నుంచి 2024 వరకు తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం ఆర్ ఎఫ్ ఎల్ఓసీల ద్వారా సుమారు రూ.5 కోట్ల సహాయం అందించామని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రెండోసారి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత 2526 నెలల వ్యవధిలోనే అనారోగ్య సమస్యలు, ప్రమాదాల బారినపడిన బాధితులకు రూ.32 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించామని వివరించారు. అర్హులైన పేద కుటుంబాలకు వైద్య చికిత్స కోసం ఆర్థిక భారం పడకుండా సహాయం అందిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు కూడా అమలవుతున్నాయని తెలిపారు.జి.కొండూరు గ్రామంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ, గ్రామ శ్మశానవాటికకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేదని ప్రజలు కోరడంతో రూ.75 లక్షలు కేటాయించి పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. కొత్తూరుకు రహదారి కావాలన్న ప్రజల విజ్ఞప్తి మేరకు కొత్త రోడ్డును మంజూరు చేయించి పనులు పూర్తి చేయించామని వెల్లడించారు. ఇంకా గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయని, పజ్జూరు విజయకుమార్ ను గెలిపిస్తే వాటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ప్రజలు తమ ఓటు విలువను గుర్తించి సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కోరారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను ఎమ్మెల్యేగా తాను తీసుకువస్తానని, జెడ్పీటీసీ సభ్యురాలు రేవతి జిల్లా పరిషత్ నిధులు, మండల స్థాయి నుంచి రావాల్సిన నిధులను కూడా సమన్వయం చేసుకుని జి.కొండూరును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.గ్రామ ప్రజల ఆశీస్సులు, కూటమి నాయకులు, కార్యకర్తల సహకారంతో పజ్జూరు విజయకుమార్ని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. భారీ ర్యాలీతో జి.కొండూరులో కూటమి ఎన్నికల ప్రచారం ఉత్సాహభరితంగా సాగింది.



ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు... ఇన్చార్జి జిల్లా కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 24 నందిపత్రిక ఇన్చార్జి జిల్లా కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ మంగళవారం తన ఛాంబర్ నుంచి రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీ సర్వే, ధాన్యం సేకరణ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ధాన్యం సేకరణ అనంతరం మిల్లులకు ధాన్యం తరలించేటప్పుడు మిగిలిన గోనె సంచులను కూడా రైతులు తిరిగి పంపించాలని సూచించారు. రైతులకు ఎక్కడా గోనె సంచుల కొరత లేకుండా చూడాలని, తణుకు, తాడేపల్లిగూడెం ప్రాంతాల్లో గోనె సంచుల కొరత సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించామని, ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యం సేకరణ లక్ష్యంలో 75 శాతం పూర్తి చేసి, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని ఏ మిల్లుకు తరలించాలనేది స్వయంగా ఎంచుకునే అవకాశం ఉందని, ఈ విషయంపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగానే ధాన్యం సేకరణ జరగాలని అన్నారు. రీ సర్వే పనులలో మెరుగైన ఫలితాలు చూపాలని ఇచ్చిన లక్ష్యాలను సంబంధిత అధికారుల సమన్వయంతో పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. సునీత, డీఎం ఇబ్రహీం, డీఎస్ఓ సరోజ, అన్ని డివిజన్ల ఆర్డీవోలు, మండల తహసీల్దార్లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



పరకాల అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం పనిచేసిన ఏ కార్యకర్త నాయకుని వదులుకోను

- పరకాల నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ముందు పని చేసిన ఎందుకు క్రియ శీలకంగా ఉండడం లేదు

- కాంగ్రెస్ నాయకులు కొందరు ఇతర పార్టీలకు ఎందుకు వెళ్తున్నారు

- మండలంలోని గ్రామాల వారిగా ఎమ్మెల్యే కార్యకర్తలు నాయకుల సమావేశమై గ్రామాల వారిగా చర్చ

పరకాల నవంబర్ 24 నడికుడ మండలంలోని 14 గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో గ్రామాల వారిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్చలు జరిపి వారి యొక్క సమస్యలు పార్టీలో కొందరు నాయకులు క్రియాశీలకంగా పనిచేయకపోవడం కు గల కారణాలను కొందరు నాయకులు ఇతర పార్టీలలో చేరుతుండగా మరికొందరు నాయకులు గతంలో లాగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తున్న సమావేశాల్లో పాల్గొనక పోవడం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం జరుగుతుందని అందుకు గల కారణాలను తెలుపాలని గ్రామాల వారీగా సైలెంట్ గా ఉన్నటువంటి కార్యకర్తల జాబితాలను ముందు ఉంచి సమావేశానికి వచ్చిన గ్రామస్థాయి నాయకులను ప్రశ్నించినట్లు సమాచారం. ఈ క్రమంలో నడికుడ మండలంలోని కీలక నేత పై గ్రామస్థాయి నాయకులు తమను పట్టించుకోవడంలేదని తమ సమస్యలను చెప్తే కనీసం మండల స్థాయి అధికారులకు కూడా ఫోన్ చేసి చెప్పడం లేదని తీసుకుని వెళ్లి మాట్లాడాలని కోరిన పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే దృష్టికి ఆరోపణలు చేసినట్లు తెలిసింది. సమావేశంలో పాల్గొన్న గ్రామస్థాయి నేతలు తమ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడం లేదని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న నాయకులకు గుర్తింపు ఇవ్వకుండా కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి ప్రాధాన్యత ఆ నేత ఇవ్వకపోవడంతోనే సమస్యలు వస్తున్నాయని చెప్పినట్లు సమాచారం. గత నాలుగు ఐదు నెలల గీతం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ పిలుపునిచ్చిన ప్రతీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడమే కాకుండా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజలకు వివరిస్తూ ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన టిఆర్ఎస్ పార్టీకి ధీటుగా సమాధానం చెబుతూ వచ్చినటువంటి క్యాడర్ నాయకులు కార్యకర్తలు ప్రస్తుతం ఉండడం కొందరు గ్రామాలలో సర్పంచ్లుగా ఎంపీటీసీలుగా పోటీ చేసి ఓటమి చెందిన వారు లక్షల్లో ఖర్చు పెట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలిచామని తమకు ప్రాధాన్యత లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లి తమ ఆవేదనను వ్యక్తపరిచినట్లు తెలిసింది.

గ్రామాలలో చిచ్చుపెట్టిన గ్రామ కమిటీ మండల కమిటీ ఎంపిక?

కొన్ని నెలల క్రితం పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ కమిటీలను ప్రకటించడం గత కొన్ని రోజుల క్రితం నడి కూడ మండల కమిటీలను ప్రకటించడం అందులో మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వేధింపులను కేసులను తట్టుకొని కాంగ్రెస్ పార్టీ లో పని చేసామని కొందరు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మరికొందరు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం పరకాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గెలుపొందిన అనంతరం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని వారికి తగు గుర్తింపు పదవులు ప్రాధాన్యత కల్పిస్తూ మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో నాయకులుగా కార్యకర్తలుగా పనిచేస్తున్న వారిని పట్టించుకోవడంలేదని పదవులు రావడంలేదని ఆవేదనతో కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుస్తుంది. పరకాల నియోజకవర్గం లోని నడికుడ మండలంలోని చర్లపల్లి వెంకటేశ్వర్లపల్లి నార్లాపూర్ ప్రతి ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ అధినేత అందిస్తుంది. నడికుడి మండలం చర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గతంలో సర్పంచిగా పనిచేసిన ఒక నేతను పార్టీ కార్యకర్తలకు వ్యతిరేకంగా పాల్పడుతున్నాడని కొన్ని నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం తెలిసింది. మండలంలో వెంకటేశ్వర్ల పల్లె గ్రామం కాంగ్రెస్ పార్టీకి ఆ బలమైన నేతలు ఆ గ్రామంలో ఉన్నారు. గత కొన్ని రోజుల క్రితం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక ప్రజాప్రతినిధిని ఎమ్మెల్యేతో మాట్లాడించడం ఆ గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు ఆగ్రహం తెప్పించింది. నడికుడ మండలంలోని 14 గ్రామ పంచాయతీలు ఉండగా ఎనిమిది గ్రామాలలో కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు అధికంగా ఉన్నట్లు సమాచారం. మండలంలోని ఒక కీలక నేత మూలంగానే గ్రామాలలో వర్గ విభేదాలు వస్తున్నాయని ప్రతి గ్రామంలో రెండు నుండి మూడు గ్రూపులుగా విడిపోయి ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం అందులో కొందరికే మండలంలోని కీలక నేత సహకరిస్తుండగా మిగతావారు ఆ నేతపై కోపంతో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లు సమాచారం. ఇటీవల కాలంలో ప్రకటించిన మండల కమిటీలు సైతం మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో నాయకులు కార్యకర్తలుగా పనిచేసి ఎంతో నష్టపోయిన వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి చేరిన నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడం మూలంగా పొలం నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నేతలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దూరంగా ఉంటున్నట్లు సమాచారం. అది కూడా మండలంలో కొన్ని నెలలకు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతకు మండల కమిటీలో ప్రెసిడెంట్ తర్వాత ప్రాధాన్యత కలిగిన పదవిని ఇవ్వడం మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారిని మండల కమిటీలు తీసుకోకపోవడంతో పలు విమర్శలకు తావిస్తోంది. గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా గతంలో పనిచేసిన వారు కి నూతన కమిటీ బాధ్యతలు తీసుకునేందుకు ప్రకటించడం గత గ్రామ కమిటీలో పనిచేసిన వారిని కాదని కొత్తవారిని కాంగ్రెస్ కమిటీలోకి ఎన్నిక చేయడంతో మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేసి ఆర్థికంగా నష్టపోయిన వారు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లు సమాచారం. ఇప్పటికైనా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకొని గ్రామాల వారిగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం వారి అభిప్రాయాలు తీసుకోవడం ఏ మేరకు సత్ఫలితాలు ఇస్తాయి తెలియాలంటే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల వరకు ఆగవాల్సిందే.

కార్తీక మాస దీపోత్సవం

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



ఏలూరు బ్యూరో చీఫ్ నవంబరు:24 నంది పత్రిక శివకేశవులకు ప్రీతిపాత్రమైన కార్తీక మాసం అత్యంత పవిత్రమైనది. ఈ మాసంలో వెలిగించే దీపం మనలోని అజ్ఞానాన్ని తొలగించి పుణ్యం ప్రసాదిస్తుందని శాస్త్రాలు, పురాణాలు చెబుతున్నాయి.ఈ పవిత్ర వేళ సమస్త శుభాలు ప్రజలకు ప్రసాదించాలని, ఆ పరమేశ్వరుడికి మంగళహారతి సమర్పిద్దాం.అనే గొప్ప సంకల్పంతో రేపు వేదిక: నూజివీడులోని హనుమాన్ జంక్షన్ రోడ్ లో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో బుధవారం సాయంత్రం 5:30 గంటల నుండి కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించనున్నారుమహిళలకు మాత్రమే దీపారాధన చేసే అవకాశం ఉంది– కూర్చుని దీపారాధన చేయగల వారు మాత్రమే హాజరుకావాలని మనవి భక్తులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని తిలకించి పరమశివుని ఆశీస్సులు పొందగలరని ఆశిస్తున్నాను.

మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ డా. వసంత ప్రమాణ స్వీకారం

ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 24, నంది పత్రిక ఆళ్లగడ్డ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా డా. కాటాసాని వసంత ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, సీనియర్ నాయకులు భార్గవ్ రామ్, యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ అనిషా పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా డా. వసంత ను అధిష్టానం ఎంపిక చేయగా పార్టీ పరిశీలకులు ప్రభాకర్ చౌదరి ఆమె పేరును ప్రకటించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశపు హాల్ లో కమిషనర్ కిషోర్ ఆధ్వర్యంలో నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, డా. కె. వసంత ను మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా ప్రమాన స్వీకారం చేయించారు. అనంతరం జనసేన కౌన్సిలర్లు డాలు రత్నమయ్య, ఎన్. అరుణ బొకే, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఇంచార్జి శానిటేరి అధికారి బాలస్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బయో రిసోర్స్ సెంటర్లను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలి

- అనుముల శ్రీనివాస్,

- సమిష్టి ఐక్యత అవసరం :అలే రాజీర్ గ్రామ సర్పంచ్,

- వ్యవసాయ సాగులో ఈ బయో రిసోర్స్ సెంటర్లో వనరులను సద్వినియోగం పరుచుకోవాలి,

- మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని,

శాయంపేట నవంబర్ 24 గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు బయో రిసోర్స్ సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చి, వాటి ద్వారా లభించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజ్వల్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం రోజున నూర్జహాన్ పల్లి గ్రామంలో ప్రజ్వల్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈఓ పెద్దపెల్లి రామ్మూర్తి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు అనుముల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అత్యంత ప్రమాదకరమైన పురుగుమందుల వినియోగం వల్ల రైతులు, వ్యవసాయ కూలీల ఆరోగ్యంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని వివరించారు. రసాయన పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, సురక్షిత వ్యవసాయ పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ విధానాలను రైతులు పాటించాలని సూచించారు. అలాగే మహిళాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామాల్లో బయో రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేసుకొని జీవ ఎరువులు, వర్మీ కంపోస్ట్, జీవ పురుగుమందుల తయారీ చేసుకొని తమ తమ క్షేత్రాలలో వినియోగించుకొని తదుపరి విక్రయించాలని దీనికి మహిళలు సంఘాలుగా ఏర్పడి బయో ఇన్పుట్స్ తయారీ, మార్కెటింగ్ వంటి వ్యాపార కార్యకలాపాలను చేపట్టడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆల్లె రాజీరు మాట్లాడుతూ,. మహిళలు పురుషులతో పాటు సమానంగా వ్యవసాయ రంగంలో కుటుంబ పోషణలో మహిళలు ముందున్నారు కావున వ్యవసాయ రంగంలో ఈ బయో ఇన్పుట్ సెంటర్లో తయారు చేసినటువంటి వనరులను తప్పకుండా మహిళలు సద్వినియోగం చేసుకునే విధంగా చేయాలని సూచించారు ప్రాజెక్టు మేనేజర్ వై ఇన్నారెడ్డి మాట్లాడుతూ. ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువగా అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి దీనికి గల కారణాలు రైతులు వాడుతున్నటువంటి రసాయనాల ప్రభావాల వల్ల అనేక సమస్యలకు దారి తీస్తున్నాయి వీటి ద్వారా పర్యావరణమే కాకుండా మానవాళికి అనారోగ్య పరిస్థితికి దిగజారడం ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని సూచించారు. ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బయో రీసెర్చ్ సెంటర్ల ద్వారా మహిళలు వనరులను తయారు చేసుకొని సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయంలో విస్తరింపజేసి పర్యావరణం కాపాడుకోవచ్చు అని దీని ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చు అని సూచించారు, మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఏలినో ప్రభావం ఎక్కువగా ఉంది కావున వరిసాగు చేయకుండా ఇలాంటి బయో రీసెర్చ్ సెంటర్ ద్వారా తయారు చేసినటువంటి సేంద్ర పదార్థాలను వ్యవసాయ సాగులోకి సద్వినియం చేసుకొని ఆర్థికంగా నిలదుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గత సంవత్సరంలో అత్యధికంగా బయో ఇన్పుట్ సెంటర్ ఉత్తమ సెంటర్ గుర్తించి వారి సంఘాలకు ప్రజ్వల్ సంఘం ద్వారా శాలువాతో సత్కరించడం జరిగినది.ఎం ఐ ఎస్ ఆఫీసర్ రమేష్ పి యు మేనేజర్ గుడిమల మానస చౌదరి క్షేత్ర సిబ్బంది గౌస్, సునీల్, తిరుపతి, భానుమతి, రాంబాబు, హిమబిందు, పరమేశ్వరి, వివిధ గ్రామాల నుండి బయోరిసోర్స్ సెంటర్ నిర్వాహకులు మరియు నూర్జహానపల్లి బీసీఐ రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కోసం ముమ్మర గాలింపు

- కోస్ట్‌గార్డ్, నౌకాదళ అధికారులతో నిరంతర సమన్వయం

- తుఫాను ప్రభావంతో బోటు దారి తప్పి ఉండొచ్చని అంచనా..

బంగ్లాదేశ్, మయన్మార్ దేశాలకు సమాచారం

- మత్స్యకారులను సురక్షితంగా తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు

- కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుంది

- రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా

అమరావతి బ్యూరో చీఫ్, నవంబర్ 24 నంది పత్రిక: కాకినాడ జిల్లా ఉప్పాడలోని సుబ్బంపేట గ్రామానికి చెందిన ఆరుగురు మత్స్యకారులు సముద్రంలో గల్లంతైన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి గార్ట్ వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. వారి ఆచూకీ కనుగొనేందుకు భారత నౌకాదళం, కోస్ట్‌గార్డ్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ గాలింపు చర్యలను ముమ్మరం చేసినట్లు వెల్లడించారు. బాధిత కుటుంబాలు అధైర్యపడవద్దని, మత్స్యకారులను సురక్షితంగా తిరిగి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని భరోసా ఇచ్చారు. సుబ్బంపేటకు చెందిన గరికాని సింహాద్రి (తండ్రి మాములు) బోటుతో పాటు మరో పడవ ఈ నెల 4న చేపల వేట కోసం ఒడిశాలోని పారాదీప్ వైపు బయలుదేరాయని మంత్రి వివరించారు. కుటుంబ సభ్యులు అందించిన సమాచారం ప్రకారం పారాదీప్‌కు సుమారు 200 కిలోమీటర్ల దూరంలోని సముద్ర జలాల్లోకి వెళ్లినట్లు తెలిపారు. రెండు బోట్లలో ఒకటి ఈ నెల 18న తిరిగి రాగా, మరొకటి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు 19న కోస్ట్‌గార్డ్ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేశారన్నారు. విషయం తెలియగానే రాష్ట్ర మత్స్యశాఖ అధికారులు ఈ నెల 19వ తేదీ రాత్రే కోస్ట్‌గార్డ్‌కు లేఖ రాసి తక్షణ గాలింపు చర్యలు చేపట్టాలని కోరినట్లు మంత్రి తెలిపారు. దీంతో కాకినాడ, పారాదీప్ కోస్ట్‌గార్డ్ విభాగాలు, చెన్నైలోని మారిటైమ్ రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్ సమన్వయంతో అన్వేషణ ప్రారంభించాయని వివరించారు. గల్లంతైన బోటులో సుమారు 1,500 లీటర్ల డీజిల్‌తో పాటు 30 రోజులకు సరిపడా ఆహార పదార్థాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారని మంత్రి పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ కోస్ట్‌గార్డ్ నిర్వహించిన సమావేశంలో బోటు ప్రయాణించిన మార్గం, చివరిగా వెళ్లిన ప్రాంతానికి సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని కుటుంబ సభ్యులను అధికారులు కోరినట్లు తెలిపారు. వారు సూచించిన సముద్ర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఇప్పటివరకు పడవ జాడ లభించలేదన్నారు. తుఫాను ప్రభావంతో బోటు దారి తప్పి ఇతర దేశాల సముద్ర జలాల వైపు కొట్టుకుపోయి ఉండే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్, మయన్మార్ దేశాలకు సైతం సమాచారం అందించినట్లు చెప్పారు. అందుబాటులో ఉన్న అన్ని మార్గాల ద్వారా అన్వేషణ కొనసాగిస్తున్నామని తెలిపారు.

గల్లంతైన మత్స్యకారుల వివరాలు:

1. సోరాడ కొండబ్రావు
2. గుంపల ప్రకాశు
3. తిర్రి నారాయణ
4. సోరాడ చిన్న
5. మెరుగు నారాయణ
6. కండల రాము

బోటులో ఉన్న ఇంధనం, ఆహార నిల్వలను పరిగణనలోకి తీసుకుంటే మత్స్యకారులు క్షేమంగా ఉంటారనే ఆశాభావం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వారి ఆచూకీ లభించే వరకు సంబంధిత విభాగాలతో సమన్వయం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆరుగురినీ సురక్షితంగా స్వస్థలాలకు చేర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.



ఇంగ్లీషు ఒలంపియాడ్‌లో మంజునాథ్‌కు ప్రథమ బహుమతి

వరంగల్ నవంబర్ 24 వరంగల్ నగరంలో శంభునిపేట ప్రభుత్వ పాఠశాల వేదికగా ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంగ్లీషు ఒలంపియాడ్ పరీక్షలలో కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి మంజునాథ్ అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మహేష్ నాయక్, మండల విద్యాశాఖ అధికారి వెంకటయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉల్లాస్ కో-ఆర్డినేటర్ నాగేశ్వరరావు తదితర అతిథుల చేతులమీదుగా విద్యార్థి మంజునాథ్ బహుమతిని అందుకోవడం జరిగింది. అక్షరాలను ఆలోచనలుగా మలిచి, ఆలోచనలను ఆత్మవిశ్వాసపు రెక్కలుగా విప్పిన మంజునాథ్ విజయం ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలకు, అక్కడి విద్యార్థుల అంకితభావానికి నిలువెత్తు నిదర్శనం. భాషా సరిహద్దులను చెరిపేస్తూ, ప్రపంచంతో సంభాషించే శక్తిని అందించే ఆంగ్ల నైపుణ్యంలో మంజునాథ్ చూపిన ప్రతిభ తోటి విద్యార్థులకు ఒక గొప్ప స్ఫూర్తిమంత్రంగా నిలుస్తోంది.ఈ విజయం వెనుక ఉన్న మార్గదర్శకత్వం ఎంతో విలువైనది. మంజునాథ్‌కు గైడ్ టీచర్‌గా నిలిచి, పట్టుదలను, పదునైన ఆలోచనను నూరిపోసిన ఉపాధ్యాయుడు పోగు అశోక్ ని , విద్యార్థి మంజునాథ్ ని పాఠశాల ఉపాధ్యాయులు రాజమౌళి, శ్రీనివాసులు, తిలక్, విశ్వప్రసాద్, గౌస్, రవీందర్ రెడ్డి, కరుణ కుమారి, పావని తదితరులు అభినందించారు.



కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు....



భూపాలపల్లి నవంబర్ 24 చిట్యాల మండలం,నైన్పాక గ్రామంలోని స్వయంభూ శ్రీశ్రీ జ్ఞానశంకరుల చతుర్దశ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ & భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొన్నారు.అనంతరం రేగొండ మండలంలో అత్యంత వైభవంగా నిర్వహించే భుగులోని శ్రీ వేంకటేశ్వర స్వామి జాతరలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ & భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొన్ని స్వామి వారిని దర్శించుకున్నారు. వారి వెంట భూపాలపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కుక్కపిల్లను చంపిన చిరుత.. ప్రతీకారంగా చిరుత పిల్లను చంపిన తల్లి కుక్క!

మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో ఓ అరుదైన, ఆశ్చర్యకరమైన ఘటన చోటుచేసుకుంది. తన పిల్లను చంపేసిందన్న ఆగ్రహంతో ఓ తల్లి కుక్క, చిరుత పిల్లను దాడి చేసి చంపేసింది. ఆష్టీ తాలూకా పరిధిలోని దౌలవడ్గావ్ గ్రామంలో సోమవారం జరిగిన ఈ సంఘటన ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com